


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 11 | సంచిక 12 | కర్నూలు | మంగళవారం ఫిబ్రవరి 17 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# పౌరసేవల తీరు ప్రశంశనీయం

**డేటా సంరక్షణ తదితర అంశాలపై ఆరా**
**ఆర్టీజీఎస్‌ను బాబుతో కలసి సందర్శించిన గేట్**
**టెక్నాలజీ ఆధారిత సేవలపై బాబు వివరణ**
**ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు బాగున్నాయని ప్రశంసలు**

అమరావతి,ఫిబ్రవరి16(శ్రీచక్ర) డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభతరం చేయడం బాగుందని ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్‌గేట్స్ అభినందించారు. ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించిన గేట్స్ చంద్రబాబును ప్రశంసించారు. రాజధానిలో 30 శాతం గ్రీన్ అండ్ బ్లూ ప్రణాళిక బాగు ందంటూ బిల్ గేట్స్ వ్యాఖ్యాని ంచారు. రాజధాని నిర్మాణ తీరును ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించగా.. 'గ్రేట్ వర్క్' అంటూ బిల్ గేట్స్ కితాబిచ్చా ్రరు.ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న బిల్‌గేట్స్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి సచివాలయంలోని రియల్‌టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సోమవారం సందర్శించా ్రు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని వేగంగా అందిస్తున్న తీరు, ఫలితాలను గేట్స్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. డేటాలేక్, అవేర్ 2.0, వాట్సప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు,



రాజధాని అమరావతి ప్రాజెక్టుల గురించి బిల్‌గేట్స్ తెలుసుకున్నారు. ఆర్టీజీఎస్‌లోని డిస్‌ప్లే వాల్స్‌పై ప్రజంటేషన్లను పరిశీలించారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానిం చామని సీఎం వివరించారు. డేటా లేక్, వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవల్ని సులభత ్రరం చేయడం బాగుందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ కితాబిచ్చారు.

అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్‌లో సమాచారాన్ని సేకరించి, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గేట్స్‌కు సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పాలసీల అమలుపై ప్రజాభి ్రపాయం సేకరిస్తున్న తీరునూ పరిశీలించారు. కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్డీపీ పెరుగుదలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుం టున్నారని బిల్‌గేట్స్ ప్రశ్నిం చగా.. బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ల్యాండ్ రికార్డులు భద్రపరుస ్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాల తో పారదర్శకం గా ఉండేలా చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో కొనసాగుత ్ున్న సంజీవని ప్రాజెక్టు అమలు గురించి కూడా ఈ సందర్భంగా బిల్‌గేట్స్ ఆరా తీశారు. బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్ లాంటి పరీక్షల వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కుప్పంలో అమలు చేసిన సంజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ 'నైస్' అంటూ కొనియాడారు. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను అనుసరించి వారి లైఫ్‌స్టైల్, ఆహారం తదితర అంశాల్లో సలహాలు ఇస్తున్నామని అధికారులు తెలిపారు. ఏఐ వినియోగంతో ప్రజారోగ్య సేవలను మరింత మెరుగు పరిచేలా చూస్తున్నామని సీఎం వివరించారు. అందుకు బిల్‌గేట్స్ 'గ్రేట్' అంటూ కితాబిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ వివరాలనూ బిల్‌గేట్స్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని నిర్మాణ తీరును బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి వివరించగా.. గ్రేట్ వర్క్ అంటూ కొనియాడారు.

# వరాహనది ఉత్తరవాహిని తీరంలో భక్తుల సందడి

**ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు**



అనకాపల్లి,ఫిబ్రవరి16(శ్రీచక్ర) : మహాశివరాత్రిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా బలిఘట్టంలో పవిత్ర ఉత్తర వాహిని తీరానికి సోమవారం భక్తులు పోటెత్తారు. ఆదివారం రాత్రి జాగరణ చేసిన భక్తులంతా సోమవారం పుణ్యస్నానాలు ఆచరించేందుకు వరాహనది ఉత్తర వాహిని తీరానికి భారీగా విచ్చేశారు. అనంతరం వారంతా బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పుణ్యస్నానాలకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి స్వయంగా పాల్గొని భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు.

# హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?'

## చంద్రబాబును పలకరించిన గేట్స్


అమరావతి,ఫిబ్రవరి16(శ్రీచక్ర) గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ స్వాగతం పలికారు. సోమవారం ఏపీ పర్యటనకు వచ్చిన బిల్ గేట్స్.. అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిల్ గేట్స్‌ను ఆహ్వానించారు. చంద్రబాబును చూడగానే బిల్ గేట్స్ ఆత్మీయంగా పలకరించారు. 'హలో ఫ్రెండ్...! హౌ ఆర్ యూ..?' అంటూ సీఎం చంద్రబాబును అడిగారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి.. తన మంత్రివర్గ సహచరులను, సీఎస్ విజయానంద్‌ను బిల్ గేట్స్‌కు పరిచయం చేశారు. ఆపై రియల్ టైమ్ గవర్నెన్స్ సేవలను బిల్ గేట్స్ పరిశీలించారు. ఆపై బిల్ గేట్స్ సహా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు సమావేశమయ్యారు. రాష్ట్రంలో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజెంటేషన్ ఇచ్చారు. మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సాంకేతిక సాగు సహా తదితర ప్రాజెక్టుల గురించి వివరించనున్నారు సీఎం, అధికారులు. ప్రత్యేకించి గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు గురించి సర్కార్ వివరించనుంది. సమావేశానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి





రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, సవిత, అనిత, కొల్లు రవీంద్ర, కందులు దుర్గేశ్, కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్య కుమార్ యాదవ్, గుమ్మడి సంధ్యారాణి, పొంగూరు నారాయణ హాజరయ్యారు. విభాగాధిపతులు వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు.

# అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు భారత్ ముందడుగు: ప్రధాని మోదీ



న్యూ ఢిల్లీ, (శ్రీచక్ర) భారత్ వేగవంతమైన అభివృద్ధికి ఏఐ సమ్మిట్ నిదర్శనమని, ప్రపంచ అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు భారత్ ముందడుగు వేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 జరగనుంది. ఈ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సమ్మిట్‌కు హాజరుకావాల్సిందిగా ప్రపంచ నాయకులను, ప్రతినిధులను, పరిశ్రమల నాయకులను స్వాగతించారు 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే థీమ్‌తో జరుగుతున్న ఈ సమ్మిట్ గురించి ప్రధాని మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును వినియోగించుకోవడం మన ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇది ప్రగతిశీల భవిష్యత్తును రూపొందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు ఈ సమ్మిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరుగుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు కాగా, శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ సమ్మిట్‌లో 45 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారు.

# హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

**తీర్పు వెలువరించిన ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి .జే .సుధా**

కర్నూలు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర): హత్య కేసులో ముద్దాయి దేవదాసుపై జీవిత ఖైదు విధిస్తూ సోమవారం ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పీ .జే .సుధా తీర్పు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. గోనెగండ్ల మండలం బి . అగ్రహారం గ్రామానికి చెందిన హరిజన హంద్రీ దేవదాసు (37 ) అను అతడు, గోనెగండ్ల మండలం బైలుప్పల గ్రామానికి చెందిన హరిజన లక్ష్మి అనే మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ ఉండేవాడు. కొద్దిరోజుల తర్వాత ఆమె పై ముద్దాయి దేవదాసుకు అనుమానం కలిగింది. ఆమెతో అప్పుడప్పుడు కొట్లాడుతూ ఉండేవాడు. అంతట 06.06.2021 తేదీన ఆమె బంధువుల పెళ్లికని వెళ్లి ఇంటికి రాలేదని 13.06.2021 తేదీ మృతురాలు తల్లి కిష్టమ్మ తన కూతురు కనిపించలేదని గోనెగండ్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అదృశ్యం కేసుగా నమోదు చేశారు.కేసు రిజిస్టర్ చేసిన పోలీసుల దర్యాప్తులో భాగంగా అప్పటి ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సిఐ మంజునాథ్ కేసు దర్యాప్తు చేపట్టారు. అనంతరం కేసును 302 ఐపీసీగా ఆల్టర్ చేశారు. దర్యాప్తు చేసి, ముద్దాయిని అదుపులోకి తీసుకొని విచారించారు. ముద్దాయి తనంతట తాను మృతురాలిని గుంతకల్లు చర్చికి వెళదామని తన యొక్క మోటార్ సైకిల్ పై ఎక్కించుకొని తీసుకువెళ్ళాడు. కసాపురం సమీపాన గల పొలాల్లో మృతురాలితో గొడవపడ్డాడు. గొంతు నులిమి హత్య చేసి తన వద్ద ఉన్న బైక్ లోని పెట్రోల్ తో ఆమెను ఆనవాళ్ళు గుర్తు పట్టకుండా కాల్చి ఆమెపై ఉన్నటువంటి బంగారు , వెండి ఆభరణాలు తీసుకొని వెళ్ళినట్లు ముద్దాయి పోలీసులతో తన వాంగ్మూలంలో తెలుపడం అయినది.కేసు దర్యాప్తు లో భాగంగా కసాపురం దగ్గరలోని హత్యా స్థలం



నకు చేరుకొని, మృతురాలి పుర్రె, ఇతర శరీర భాగాల ఎముకలను గుర్తించి, సాంకేతిక ఆధారాల ద్వారా వాటిని ఆజెం కు పంపించి అవి మృతురాలివే గుర్తించారు. అదే విధంగా మృతురాలు మరియు ముద్దాయి యొక్క ఫోన్ డేటాను కూడా విశ్లేషించారు. అన్ని రకాల ఆధారాలను కోర్టుకు సమర్పించి, అప్పటి ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్ సీఐ మంజునాథ్ ముద్దాయిని అరెస్ట్ చేసి కోర్టు పంపినారు. ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి సుధా కేసును విచారించి ముద్దాయిపై నేరం రుజువైనందున ముద్దాయికి జీవిత ఖైదు విధించడమైనది. ఈ కేసులో దర్యాప్తు అధికారి సీఐ మంజునాథ్ ప్రస్తుతం కర్నూలు జిల్లా లోని కోసిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్నారు.కేసు నమోదు చేసి, పక్కాగా దరాప్తు చేసిన పోలీసు అధికారులను, సాక్షులను కోర్టు యందు హాజరు పరిచిన కోర్టు సిబ్బందిని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

# బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం

**పలు రంగాల్లో ఆయనతో చర్చిస్తున్నాం**
**ఎక్స్ వేదికగా ఐటీశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి**

అమరావతి,ఫిబ్రవరి16(శ్రీచక్ర) : గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను సహచర మంత్రులతో కలిసి సాదరంగా స్వాగతించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. గేట్స్ ఫౌండేషన్



ఛైర్మన్ బిల్ గేట్స్‌తో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సచివాలయంలో చర్చిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ప్రజలకు పటిష్టమైన, అత్యంత ప్రభావం కలిగించే పరిష్కారాలను అందించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో సన్నిహితంగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో సహచర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి బిల్ గేట్స్‌ను మంత్రి లోకేశ్ స్వాగతించారు.

# సంపాదకీయం

## స్వశక్తితో శత్రుదేశాలకు చెక్

ఆపరేషన్ సిందూర్ తర్వాత స్వశక్తి పెంచుకోవడంపై భారత్ దృష్టి పెట్టింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా సైన్యానికి అవసరమైన అత్యాధునిక ఆయుధాలను తయారు చేస్తోంది. ఇటీవల కేంద్రం బడ్జెట్‌ను కూడా లక్ష కోట్లు అదనంగా కేటాయించింది. మరోవైపు అత్యవసర పరిస్థితిలో విమానాలు ఎక్కడైనా దిగేందుకు వీలుగా జాతీయ రహదారులను నిర్మిస్తోంది. నరేంద్రమోదీ స్టైలే వేరు.. ఎవడికి ఎక్కడ చెక్ పెట్టాలో.. ఎవరిని ఎలా అణచివేయాలో ఆయనకు తెలిసినంత ఎవరికీ తెలియదు. దేశం కోసం ఆయన ఏమైనా చేస్తారు. దేశం ఫస్ట్ నినాదాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తారు. తనను ద్వేషించినా, ధూషించినా పట్టించుకోరు. సంపాదించాలనే యావ లేని వ్యక్తి. గతంలో చైనాకు లొంగిపోయాడని కాంగ్రెస్ మోదీపై ఆరోపణలు చేసింది. ఇక అంబానీ అదానీకి దోచి పెడుతున్నాడని ఆరోపిస్తోంది. గతంలో రఫేల్ కొనుగోలుపైనా రాద్ధాంతం చేసింది కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అంటే 2014కు ముందు ఈశాన్యరాష్ట్రం ఉగ్రవాదం, వేర్పాటువాదం, సదుపాయాల లేమి. అభివృద్ధి రాహిత్యం వంటి సమస్యలు ఉండేవి. ఇక వేర్పాటు వాదం బలంగా ఉండేది. బోడోలాండ్, మణిపూర్‌లో ఉగ్రవాద సంస్థలు పనిచేయడం జరిగేది. మోదీ వచ్చాక ఆయన దేశ సరిహద్దును ఒక వంతెనగా మార్చారు. ఆగ్నేయాసియా దేశాలకు రాకపోకలు సాగించడానికి, సంబంధాలు మెరుగుపరచడం, ఇచ్చిపుచ్చుకోవడానికి ఈశాన్య భారత్‌ను బ్రిడ్జిగా చూశారు. ఇదే సమయంలో ఈశాన్య రాష్ట్రాల్ల అభివృద్ధి పనులు చేపట్టారు. రోడ్లు, రైలు మార్గాలు నిర్మించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ఉన్న వేర్పాటు వాదం తొలిపోయేలా చేశారు. ఇక మన దేశంలో మనపైనే బాంబులు కురిపించిన ప్రాంతం..సియాచెన్? కశ్మీర్‌కు 2 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న ద్వీపం. గతంలో దీనిపై చైనా ఆధిపత్యం చెలాయించింది. బెదిరిస్తూ.. వాడుకుంది. మోజాంబిక్ ఛానల్‌కు కీలకమైన సియాచెల్స్‌లో ఇప్పుడు మోదీ చక్రం తిప్పబోతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సియాచెన్‌కు 175 మిలియన్ డాలర్ల ఆర్థికసాయం ప్రకటించారు. అక్కడ నావీ బేస్ ఏర్పాటు చేయబోతున్నారు. భారత్ ఆర్థికసాయంతో గృహ నిర్మాణం, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉన్నాయి. మోజాంబిక్ ఛానెల్ వైపు చైనా షిప్పింగ్ రాకపోకలను గమనించేలా భారత నేవీ బేస్ ఏర్పాటు అవుతుంది. గతంలో చైనా బెదిరింపులు విఫలమైన నేపథ్యంలో ఈ అడుగు వ్యూహాత్మకం. చైనా భారత చుట్టూ నౌకల మోహర్ వేస్తుంటే, సియాచెన్ బేస్ దాని ఆధిపత్యాన్ని ఎదుర్కొంటుంది. ఇది హిందూ మహాసముద్రంలో భారత పత్రిక స్థిరపడుతుందన్న సంకేతం. మోదీ దీర్ఘకాలిక దృష్టితో ఆర్థిక సహాయం ద్వారా మిత్రత్వాలు పెంచుకుంటూ, రక్షణ ప్రాంగణాన్ని బలోపేతం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇండో?పసిఫిక్ ప్రాంతంలో భారత ఆధిపత్యం పెరుగుతుందిమూడేళ్ల క్రితం ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన రహదారులపై విమానాల ల్యాండింగ్ విజయవంతంగా నిర్వహించింది. తాజాగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అస్సాం మోరాన్‌లో ఎన్‌హెచ్ ?127పై యుద్ధ విమానాల ల్యాండింగ్ ట్రయల్స్ విజయవంతం చేసింది. ఈశాన్య భారతదేశంలో మొదటి ఈఎల్ఎఫ్‌గా, సుఖోయ్, రాఫెల్ వంటి యుద్ధ విమానాలు ఇక్కడ నిలిచే సామర్థ్యం ప్రదర్శించాయి. ఇది దేశ రక్షణ వ్యవస్థకు కీలకం. యుద్ధ సమయంలో ఎయిర్‌స్ట్రిప్‌లు దెబ్బతిన్నప్పుడు హైవేలను రన్‌వేలుగా దిగడానికి వీలుగా నిర్మించారు. అస్సాం 4.2 కి.మీ. భాగం 4?లేన్ రూపంలో నిర్మించారు. ప్రభుత్వ భవనాలు, సైనిక కార్యకలాపాలకు ఉపయోగపడుతుంది. ప్రధాని మోదీ నేరుగా హైవేపై ల్యాండ్ చేసి ప్రారంభించనున్నారు. ఈశాన్య రాజకీయ, వ్యూహాత్మక కేంద్రం. చైనా, మయన్మార్ సరిహద్దుల సమీపంలో ఈ ఈఎల్ఎఫ్ యుద్ధ సామర్థ్యాన్ని పెంచుతుంది. విపత్తు సమయంలో రిలీఫ్ పనులకు కూడా ఉపయోగపడుతుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధునికీకరణలో ఇదో మైలురాయి. భారతదేశంలో 10కిపైగా ఈఎల్ఎఫ్‌లు రానున్నాయి. ఈశాన్యలో మొదటిది మొరాన్. స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసి ఆత్మనిర్భర్ భారత్‌కు దోహదపడుతుంది. చైనా ప్రపంచ బౌద్ధులను తన వలయంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తోంది. మోదీ దీనికి సమర్థవంతమైన సమాధానం ఇచ్చారు. ఈశాన్యాన్ని గ్లోబల్ బౌద్ధ టూరిజం కేంద్రంగా మార్చి, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాలతో భాగస్వామ్యం పెంచారు. రహదారుల అభివృద్ధి, పర్యాటక ఆహ్వానం ద్వారా ఆర్థిక ఉత్తేజనం, భద్రతా స్థిరత్వం సాధించారు. మోదీ చదరంగం ఈశాన్యాన్ని సమస్యా ప్రాంతం నుంచి అవకాశ కేంద్రంగా మార్చింది. టూరిజం ఆదాయం, ఉపాధి అవకాశాలు, అంతర్జాతీయ సంబంధాలు బలపడటం ద్వారా దేశ ఐక్యత బలపడింది. ఇది కేవలం ప్రాంతీయ మార్పు కాదు గ్లోబల్ డిప్లొమసీలో భారత్ ఆధిక్యానికి ముఖ్య రక్షణ. రఫేల్, సుఖోయ్ వంటి భారీ విమానాలకు సరిపోతుంది. ఈ నిర్మిణంతో పొరుగున ఉన్న చైనా, బంగ్లాదేశ్‌తో యుద్ధం వస్తే ఇక్కడి నుంచే యుద్ధ విమానాలను పంపే అవకాశం కూడా ఉంటుంది. దీంతో శత్రుదేశాల్లో వణుకు మొదలైంది.

## శ్రీకాళహస్తి దేవాలయంలో లాఠీచార్జీ వార్తలు అసత్యం: జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు



తిరుపతి,ఫిబ్రవరి 16( శ్రీచక్ర):శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివస్వామి భక్తులపై పోలీసులు లాఠీచార్జీ నిర్వహించారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న వార్తలను తిరుపతి జిల్లా ఎస్పీ యల్. సుబ్బరాయుడు తీవ్రంగా ఖండించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గతంలో నంది వాహనం ఊరేగింపు సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, స్వామివారి వాహనాలను మోయు వ్యక్తులను ముందుగానే గుర్తించి వారికి ప్రత్యేక డ్రెస్ కోడ్ విధించడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని పలు మార్లు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు.అయితే ఈరోజు ఉదయం నంది వాహనం తీసుకువస్తున్న సమయంలో కొంతమంది శివస్వామి మాలధారులు క్రమశిక్షణా రాహిత్యంతో వాహనాన్ని బలవంతంగా మోయడానికి ప్రయత్నించగా, వాహనం ఒక వైపుకు వాలే పరిస్థితి ఏర్పడింది. దీంతో అక్కడ ఉన్న భక్తులకు ఇబ్బందులు కలిగే ప్రమాదం ఉన్నందున, పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ శాఖ ఈ బ్రహ్మోత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ప్రతి భక్తుడు తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేసుకునేలా పటిష్టమైన బందోబస్తు మరియు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వాస్తవాలను ధృవీకరించకుండా కొంతమంది వ్యక్తులు ఘటనను వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం బాధాకరమని పేర్కొన్న ఎస్పీ, ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## 2.40 కోట్ల రహదారి పనులకు మంత్రి సుభాష్ శంకుస్థాపన .





కాజులూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర) కాజులూరు మండలంలో రూ. 2 కోట్లు 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం శంకుస్థాపన చేశారు. మండలంలోని ఉండూరు బ్రిడ్జి నుంచి పటవల వరకు రూ. 2 కోట్లతో రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే గొల్లపాలెం నుంచి కుయ్యేరు (చేదువాడ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు) వరకు రూ. 40 లక్షలుతో నిర్మించనున్న రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారుల నిర్మాణం కీలకమని, మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఇప్పటివరకు రూ. 150 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, డైరెక్టర్ దడాల నాగార్జున, ఏఈ లక్ష్మీప్రసన్న, కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు బొండా వెంకన్న,మంజేరు ఎంపీటీసీ గండి మణికంఠ, మంజేరు సొసైటీ ధర్మరాజు,కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహా నాయుడు, పెనుమళ్ళ సొసైటీ అధ్యక్షులు కొల్లు వెంకటేశ్వరరావు,యాళ్ళ అంజిబాబు,ఉప్పిమిల్లి ఎంపీటీసీ యాళ్ల కృష్ణ మూర్తి, నాయకులు వేగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి,సలాది నానాజీ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో.లీ ఫార్మా సహకారంతోఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 3 వ రోజు కు చేరిన మెగా మెడికల్ క్యాంపు.సందర్శించి, సేవలను ప్రశంసించిన ట్రాన్స్ కో ఈఈ నాగేశ్వరరావు.



మార్కాపురం ఫిబ్రవరి 16! శ్రీ చక్ర)మార్కాపురం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం ఎన్నో కిలోమీటర్ల పాదయాత్రగా ప్రయాణిస్తున్న శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం లీ ఫార్మా మరియు ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు సోమవారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ క్యాంపు విజయవంతంగా కొనగటుండడం విశేషం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవాస్ఫూర్తి తో, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఈ మెడికల్ క్యాంప్ జరుగుతున్న విషయం తెలిసిందే.శ్రీశైలం వెళ్లి స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న శివభక్తులు ఈ మెడికల్ క్యాంపు ద్వారా వైద్య సేవలను పొందుతున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం ఏపీ ట్రాన్స్‌కో ఈఈ నాగేశ్వరరావు మెడికల్ క్యాంపును సందర్శించి భక్తులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. శివభక్తుల ఆరోగ్య రక్షణ కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. భక్తుల ఆరోగ్యాన్ని కాపాడే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మూడో రోజైన సోమవారం జరిగిన మెడికల్ క్యాంపులో మార్కాపురానికి చెందిన శ్రావణి ఆసుపత్రి, కందుల ఓబుల్ రెడ్డి ఆసుపత్రి, శ్రీ రంగా ఆసుపత్రి (దోర్నాల)తదితర వైద్యసిబ్బంది పాల్గొని భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులనుఅందజేశారు.పాదయాత్రలో పాల్గొనే భక్తులు తమ ఆరోగ్యంపైప్రత్యేకశ్రద్ధవహించాలని ముందస్తుజాగ్రత్తలుతీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లే శివభక్తులకు సేవ చేయడం పరమపవిత్రమైన కర్తవ్యమని తెలిపారు. భక్తులు ప్రయాణంలో ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు అన్ని రకాల వైద్య సదుపాయాలు, ఉచిత మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజ సేవకు ట్రస్ట్ కట్టుబడి ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, పిఏసిసి చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, గంటా రమణారెడ్డి, ట్రస్ట్ సభ్యులు, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరీంనగర్‌పై బిజెపి జెండా

### మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక
### డిప్యూటీ మేయర్‌గాసునీల్ రావు ఎంపిక
### బిజెపికి లాభించిన బిఆర్ఎస్ తటస్థ వైఖరి

కరీంనగర్,ఫిబ్రవరి16 తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించుకుంది. మేయర్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకోవడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో భాజపా అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచి నప్పటికీ మ్యాజిక్ సంఖ్యను చేరుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా.. అనే విషయంలో సందిగ్ధత కొనసాగింది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణావ ాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూ లంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారు. ఇందులో భాగం గానే హైదరాబాద్ నగర శివా రులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించారు. మేయర్ పదవి కోసం ఇరువర్గాలు భాజపా, కాంగ్రెస్ మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని భాజపా దక్కించ ుకోవడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థికి 21 మంది కార్పొరేటర్లు మద్దతు పలికారు. ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్ఎస్ 9 స్థానాలు, స్వతంత్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.

## గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో...,అభివృద్ధి పనులకు నాంది టిడిపి ప్రభుత్వం...,నెల్లూరు మోహన్ రెడ్డి వెల్లడి...,




కోట : ఫిబ్రవరి 16 (శ్రీ చక్ర): కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు నాంది టిడిపి ప్రభుత్వమేనని నెల్లూరు మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలోని రైస్ మిల్ హరిజనవాడలో టీడీపీ నేత రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి, పెన్నక్క చెరువు నీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డు లేక అవస్థలు పడుతున్నామని నెల్లూరు పల్లి కొత్తపాలెం స్థానిక ప్రజలు నెల్లూరు మోహన్ రెడ్డి సహకారంతో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి సమస్యను తెలియజేశారు. ఈ నేపథ్యంలో శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ సహకారంతో నెల్లూరు మోహన్ రెడ్డి కృషితో సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి.గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి,నెల్లూరు మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా నెల్లూరు మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు కోసమే పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని,త్వరలో మిగతా రోడ్ల కూడా నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.నెల్లూరు పల్లి కొత్తపాలెం పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తామని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని,నెల్లూరు మోహన్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కట్టా.శంకర్ రెడ్డి,నేదురుమల్లి హరిప్రసాద్ రెడ్డి,గూడూరు రమేష్ రెడ్డి,ఎంపీటీసీ యానాటి.నారాయణ,బూత్ కన్వీనర్ గుండాల సుబ్రహ్మణ్యం,దుంపల నాగరాజు, కోదండ రామిరెడ్డి,శ్రీకాంత్,శ్రీనివాసులు, మణి,పరశురామయ్య,కొండయ్య,వెంకటేశ్వర్లు కోటయ్య,గున్నయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబూరు చెరువులో ఇద్దరు యువకులు గల్లంతు



వరదయ్యపాలెం ఫిబ్రవరి 16(శ్రీ చక్ర) వరదయ్య పాలెం మండలం లోని అంబూరు చెరువులో వరికోత మిషన్ డ్రైవర్ లు ఇద్దరు చెరువులో కాళ్ళు కడుక్కోడానికి తూము వద్ద కడుగుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి పోయారు. ఒకరికి ఈత రావడంతో కష్టం మీద ఒడ్డుకు చేరాడు చేరిన వ్యక్తి నీరు ఎక్కువగా తాగడంతో ఆసుపత్రి కి చేర్చారు. మరొక వ్యక్తి నీటిలో పూర్తిగా కనపడకుండా పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన వ్యక్తి చనిపోయారు.. అతని పేరు శ్రీహరి వాకాడు కు చెందిన వాడుగా గుర్తించారు. పోస్ట్ మార్టం. నిమ్మితం హాస్పిటల్ కి తరలించారు

## కాశీ విశ్వనాథ్ స్వామివారికి ప్రత్యేకంగా పూజలు



వరదయ్యపాలెం ఫిబ్రవరి 16(శ్రీ చక్ర) కంచరపాలెం గ్రామంలో ఘనంగా కాశీ విశాలాక్షి సామెత కాశీ విశ్వనాథ్ స్వామి వారి కళ్యాణ్ ఉత్సవం,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరదయ్య పాలెం మండల టిడిపి అధ్యక్షుడు యుగేందర్ రెడ్డి పాల్గొన్నారువరదయ్యపాలెం మండలం కంచరపాలెం గ్రామంలో శ్రీ కాశీ విశాలాక్షి సామెత కాశీ విశ్వనాథ్ స్వామికి,కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది అర్చకులు శంకరయ్య మరియు మదనపాలెం సుభ్రమణ్యం వేదమంత్రాలతో భక్తుల నడుమ కొలహాలంగా స్వామి వారికళ్యాణం,జరిపించారు. తదుపరి వరదయ్యపాలెం మండల ఐటీడీపి అధ్యక్షులు నందనం శంకర్‌ఆధ్వర్యంలో స్వామి,కళ్యాణోత్సవం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



శ్రీచక్ర
మంగళవారం ఫిబ్రవరి 17 2026

## క్రీడాభివృద్ధికి టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఎల్లప్పుడు అండగా నిలుస్తారు

**-విజేతలకు బహుమతులు అందజేసిన టీడీపీ యువ నాయకులు ఎన్. రాజారెడ్డి**



మంత్రాలయం , ఫిబ్రవరి 16,(శ్రీచక్ర) : క్రీడాభివృద్ధికి మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిచడం జరుగుతుందని టీడీపీ యువ నాయకులు ఎన్. రాజారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెట్నెహాళ్ళి గ్రామంలో భీరలింగశ్వర దేవర ను పురస్కరించుకుని టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు మేరకు మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సోమవారం ఈ టోర్నీలో గెలుపొందిన జట్లకు ఆయన చేతుల మీదుగా రూ. 25 వేలు నగదు , ట్రోఫీని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రికెట్ టోర్నమెంట్ల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో , సీనియర్ నాయకుడు మేకల మల్లేష్, పెద్దలక్ష్మయ్య, డిలర్ గోపాల్, విద్యాకమిటి చైర్మన్ పరమేష్, గ్రామ అధ్యక్షులు నరసింహులు, వీరేష్, రామ్మూర్తి, రామాంజులు,హనుమయ్య, రామకృష్ణ, నాగరాజు, వెంకట్రామా గౌడ్, హనుమంతు, జయరాముడు, గ్రామ పెద్దలు, క్రీడా యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రతకు భరోసా

**ఒక్కొక జర్నలిస్టుకు రూ.10 లక్షల ప్రమాద బీమాకు శ్రీకారం**



కర్నూలు, ఫిబ్రవరి 16 శ్రీచక్ర): ఈ నెల 18న ప్రమాద బీమాపై అవగాహన కార్యక్రమం, జర్నలిస్టులు నిత్యం వార్తా సేకరణలో నిమగ్నం మై ఉంటారని, జర్నలిస్టుల భద్రతకు భరోసా ఉండాలని సీనియర్ జర్నలిస్టు లు మిసాల రామస్వామి, మనోహర్, వలి, రంగా, శ్రీనివాసులు కోరారు. సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టుల రూ .10లక్షల ప్రమాద బీమాపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులు వార్తల సేకరణలో నిత్యం ప్రమాదాలను ఎదుర్కొనే జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు రూ 10 లక్షల ప్రమాద బీమా బాండ్లను అందజేసేందుకు సమాజ సేవకులు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, లివర్ స్పెషలిస్ట్ ప్రముఖ వైద్యులు శంకర్ శర్మ ముందుకు రావడం జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 18 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు జర్నలిస్టులు ఆధార్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ 2ఫోటోలు తీసుకురావాలని కోరారు.

## రచ్చమర్రి లో ఘనంగా శివరాత్రి వేడుకలు..

మంత్రాలయం, ఫిబ్రవరి 16,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని రచ్చమర్రి గ్రామంలో మహాశివరాత్రి వేడుకలు సందర్భంగా శ్రీ తిమ్మావధూత స్వామిలువారి 53వ రథోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, ఆచారి మల్లయ్య.కె. నరసింహులు ఆధ్వర్యంలో కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారి స్వామివారికి జలాభిషేకం, నిర్వహించి మంగళహారతులు చేశారు. ఆనవాయితీగా గ్రామంలోని ఆచారి వీరేష్ ఇంటి దగ్గర నుంచి పూర్ణకుంభంతో మఠానికి చేరుకుని నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారిని రథంపై ఆసీనులుగా చేసి అశేష జనవాహిని మధ్య మేళతాళాలల మధ్య గ్రామ పూర వీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు పాయల శివ, హుస్సేని.కడతట్ల తిమ్మప్ప. ఇ రాము. నారాయణ పాయల వీరేష్. తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిఐ రామంజులు ఆధ్వర్యంలో మాధవరం ఎస్ఐ విజయ్ కుమార్. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



# తెలంగాణ హై కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని రూ.2 లక్షలు తీసుకున్నారు

**ప్రవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కు పిర్యాదు**



కర్నూలు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని కల్లూరు పరిధిలో నా భార్య పేరు మీద ఉన్న ఒక ఎకర పొలంను కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవాలని నా పై దాడులకు ప్రయత్నిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు శిల్పా నందవనంకు చెందిన రిటైర్డు ఉద్యోగి భక్త వత్సలం ఫిర్యాదు చేశారు. తెలంగాణ హై కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలుకు చెందిన గట్టి సుధాకర్ అలియాస్ డేవిడ్ రూ. 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు వెంకన్న బావి, బాలాజీ విలాస్ కు చెందిన భాస్కర్ నాయక్ ఫిర్యాదు చేశారు. నా స్నేహితులు ఇద్దరు కలిసి సిబిల్ స్కోర్ చెక్ చేస్తామని చెప్పి, డాక్యుమెంట్లు తీసుకొని , నా సంతకం ఫోర్జరీ చేశారని , శ్రీ రామ్ ఫైనాన్స్ నుండి నోటీసులు పంపించి చీటింగ్ చేశారని కర్నూల్ వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు.ఎలాంటి ఆధారాలు, ధ్రువ పత్రాలు లేకుండానే ఒక వ్యక్తి నాకు రూ.25 లక్షలు ఇచ్చానని, తిరిగి ఇవ్వాలని, రౌడీ మూకలతో కలిసి చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని కర్నూల్ ఎన్ఆర్ పేటకు చెందిన పారిక్ ఫిర్యాదు చేశారు. కర్నూల్ లో దాని లోన్స్ లో నా పాన్ కార్డు నెంబరు ఉపయోగించుకొని లోన్ తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కిరణ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ప్రవేట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి గూడూరుకు చెందిన సుధాకర్ రూ . 2 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు నాగప్ప వీధికి చెందిన రవిశంకర్ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు మన్సరుద్దీన్ , విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

# నేటి నుండి జూలేపల్లిలో తితిదే ధార్మిక కార్యక్రమాలు




గోస్పాడు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర): మండల కేంద్రమైన జూలేపల్లి గ్రామం లో వెలసిన శ్రీ సాయి బాబా మందిరం నందు ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ శనివారం వరకు తెలుగు పండితులు డాక్టర్ దోనెపూడి నరేశ్ బాబుచే



ధార్మిక ప్రవచనాలు, బాలకృష్ణ, రామకృష్ణ భజన మండలులచే భజన కార్యక్రమాలు శుక్రవారం ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త మండలిచే ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో నున్న సుబ్బరాయుడు, కత్తెరగండ్ల శివ, మంజుల రాముడు, మంజుల కుమార్, కేతేపల్లి వాణి, కుమ్మరి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి శివరాత్రి ఉత్సవాలు



కోట : ఫిబ్రవరి 16 (శ్రీ చక్ర):కేశవరం గ్రామంలోని శివతోట లో వెలసిన శ్రీ బ్రమరాంబికా మల్లిఖార్జున స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుచున్నాయి.అందులో భాగంగా ఉదయ ం 11గంటలకు స్వామి-అమ్మవారల కళ్యాణం కనులవిందుగా జరిగింది.మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ,సాయంత్రం 4 నుండి 8గంటల వరకు దాతలు బహూకరించిన స్వామి-అమ్మ వారల నూతన ఉత్సవ విగ్రహాల ను కేశవరం గ్రామంలో మంగళ వాయిద్యాలతోటి,పండరి భజనలతోటి ఊరేగించి,భక్తులకు స్వామి-అమ్మ వారల దర్శనం భాగ్యం కలిగించడం జరిగింది. అనంతరం పండరి భజన కార్యక్రమాలు,అన్నదాన కార్యక్రమములు,తెల్లవారు ఝామున అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు విగ్రహాల రఘురామాచారి దంపతులు,గ్రామపంచాయతీ పెద్దలు శ్రీరామ్ గురుస్వామి,ఉలవకాయల ప్రసాద్,ముమ్మడి సుబ్బయ్య, ముమ్మడి శ్రీనివాసులు,ఇరగరాజు నాగేశ్వరావు,కేశవరం గ్రామ శివ భక్తులు,వివిధ ప్రాంతాల శివ భక్తులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా భీరప్ప స్వామి దేవర పల్లకోత్సవం...





మంత్రాలయం, ఫిబ్రవరి 16,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని చెట్నీహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ భీరలింగేశ్వర స్వామి దేవరను రెండు రోజు ఆలయ పూజార్ల ఆధ్వర్యంలో ఘనంగా పల్లకోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం తెల్లవారుజామున చెట్నీహళ్లి గ్రామానికి చెందిన అల్లింగప్ప, పెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన యాతగిరప్ప, ఎమ్మిగనూరు మండలం మసీదుపురం గ్రామానికి చెందిన వన్నికెరప్ప స్వామి వార్ల కలసి మూడు పల్లకి లు రాత్రి తుంగభద్ర నది తీరాన కోలవై ప్రత్యేక పూజలు నిర్వహించారు .తుంగభద్ర నది నుంచి పల్లకిలు పారువేట ఉత్సవాలు నిర్వహించి గ్రామ పూర వీధుల్లో గూండా డోలు, సన్నాయి, మోళ తాళాలు, నృత్యాలు, ఆట పాటలతో దేవాలయం వరకు పల్లకోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే కుంభోత్సవం నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. రాత్రి మలిగే పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు ద్యావర కు వచ్చిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## గూడలి లో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు...

**శివాలయాలకు పోటెత్తిన భక్తులు...**







కోట : ఫిబ్రవరి 16 (శ్రీ చక్ర):కోట మండలం గూడలి పంచాయతీలో శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి,శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా శనివారం ఉదయం భక్తులు ఆలయాల వద్దకు చేరుకోవడం జరిగింది.ఈ సంవత్సరం భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి తీర్థప్రసాదాలను పుచ్చుకున్నారు. దేవస్థానం ఎండోమెంట్ అధికారి పెంచల వరప్రసాద్ ఆదేశాలు తో ఆలయ ధర్మకర్తలు పల్లెమల్లు. వెంకటకృష్ణారెడ్డి,భాస్కర్ రెడ్డి ల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లను నిర్వహించారు. కొండపైకి భక్తుల కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో నిలబడి స్వామి దర్శనం కోసం కిటకిటలాడారు. ఆలయంలో విద్యుత్తు దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనేక మంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి శిఖర దీపం వెలిగించారు. అయితే ఆలయాల్లో భక్తులకు గర్భగుడిలో స్వయంగా శివలింగాన్ని స్పృశించి నీరు,బిల్వదళం సమర్పించే అవకాశం కల్పించారు.భారీ సంఖ్యలో విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## త్వరలో నిరవధిక సమ్మె చేపడతాం...,
## సహకార సంఘాల ఉద్యోగులు వెల్లడి...,

కోట : ఫిబ్రవరి 16 (శ్రీ చక్ర):పి ఏ సి ఎస్ ల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులమందరం కలిసికట్టుగా నిరవధిక సమ్మెను చేపడుతామని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగస్తులు అన్నారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల సమ్మెతో మూతపడనున్న పిఏసిఎస్ లు రైతాంగ సేవలు నిలిచిపోతాయని వారు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని సహకార సంఘాల కమిషనర్ వారిని పిఏసిఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత 18 నెలలుగా ఎన్నోసార్లు కోరినప్పటికీ సమస్యలు పరిష్కరించనందున ఈనెల 16వ తేదీ నుంచి రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నిరవధిక సమ్మె చేపట్టడం జరిగింది.గత రెండు నెలలుగా డిసిఒ కార్యాల వద్ద డీసీసీబీ ల వద్ద ధర్నాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2060 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంల ఉద్యోగులు 9 వేల మందితో విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం చేసినప్పటికీ ప్రభుత్వం సంధించకపోవడంతో రాష్ట్రంలో గల ప్రతి శాసనసభ్యునికి సహకార సంఘాల సిబ్బంది సమస్యలు తీర్చమని డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అప్పటికి పరిష్కారం కానందున గుంటూరు సహకారశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద 23 జిల్లాల ఉద్యోగులు 13 రోజులు పాటు వంట వార్పు కార్యక్రమం చేసినప్పటికీ ప్రభుత్వం గానీ కమిషనర్ గాని స్పందించకపోవడంతో ఫిబ్రవరి నెల 13 న రాష్ట్ర వ్యాప్త సహకార ఉద్యోగులతో కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేసినప్పటికీ ఎటువంటి ప్రతిఫలం లేనందున పోరాటాన్ని ఉధృతం చేసే దిశగా గత్యంతరం లేని పరిస్థితులలో 16 వ తేది సోమవారం నుండి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు రాష్ట్రంలో గల 2060 పిఏసిఎస్ లో ఉద్యోగులు నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్టు రాష్ట్రస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు అందరికీ సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మెలోకి వెళ్లడం జరుగుతుందన్నారు.దీంతో 16వ తేదీ నుండి సహకార సంఘములలో కార్య కలాపములు నిలిచిపోనున్నాయని,దీనివలన వ్యవసాయ అవసరాల కొరకు రైతులకు రుణాలు మంజూరు కాక,సకాలంలో చెల్లించవలసిన వడ్డీలకు అపరాధ వడ్డీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. సహకార సంఘాల పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు.

# కోలంక సొసైటిలో ఉద్యోగులు నిరవధిక సమ్మెకు వినతిపత్రం



కాజులూరు, ఫిబ్రవరి 16( శ్రీచక్ర), ఏపి రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు యూనియన్ల ఐక్యవేదిక (జె.ఏ.సి) పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు పలకాలని కోలంక సొసైటీ ఉద్యోగు కోరారు . ఈమేరకు సోమవారం ఈసంధర్బంగా కాజులూరు మండలం కోలంక సొసైటీలో గల ఉద్యోగులు సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహనాయుడుకి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.తమ న్యాయమైన కోరికలు పరిష్కార నిమిత్తం నిరవధిక సమ్మె చేస్తున్నట్లు సిఇవో బొంటొ రామన్న పేర్కొన్నారు.దీంతో కోలంక సొసైటీలో ఉద్యోగులుఈ నిరవధి సమ్మె కారణంగా అందుబాటులో ఉండరని,రైతులు , సంఘ సభ్యులు సహకరించి ఈసంధర్బంగా కోరారు.

## రామచంద్రపురం మీకోసంలో ఆరు అర్జీలు



రామచంద్రపురం, ఫిబ్రవరి 16( శ్రీచక్ర)ఆర్డీవో కార్యాలయం నందు జరిగిన మీకోసం కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో దేవరకొండ అఖిల పేర్కొన్నారు.ఈమేరకు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు కే.గంగవరం మండలం కుందూరు గ్రామంలో తక్కువ వచ్చిన భూమిని సర్వే చేసి ఇప్పించవలసిందిగా ఒకటిరామచంద్రపురం పట్టణంలో ఇంటి స్థలం ఇప్పించాలని రెండు, రామచంద్రపురం మండలం ఉట్రుమిల్లి గ్రామం లో తక్కువ వచ్చిన భూమిని సర్వే చేసి ఇప్పించాలని మరోకటి. రామచంద్ర పురం పట్టణంలో ఇల్లు నిర్మించుకొనుటకు పర్మిషన్ కోసం ఒకటి రామచంద్రపురం పట్టణంలో ప్లాస్టిక్ వాడకం నిషేదించాలంటూ ఒకటి మొత్తం ఆరు దరఖాస్తులు స్వీకరించారు

## ఆర్యావటం ముత్తావారి గరువలో ఘనంగా ముగిసిన సప్తాహ మహోత్సవం. అన్నసమారాధన భారీగా తరలివచ్చిన భక్తులు.




కాజులూరు, ఫిబ్రవరి 16 (శ్రీచక్ర)కాజులూరు మండలం ఆర్యవటంలో ముత్తావారి గరువలో గల రామాలయంలో గత వారం రోజులుగా సప్తాహ మహోత్సవములు ఘనంగా జరిగాయి .సామరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ కంచి గోవిందరాజు గ్రామస్తులు సంయుక్త ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన సప్తాహ మహోత్సవ కార్యక్రమం సోమవారంతో ముగిసింది ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ సహాయ సహకారాలతో నిర్విరామంగా ఏడు రోజులపాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భజన బృందాలు వచ్చి రాత్రి పగలు భగవన్నామ సంకీర్తనలతో భక్తులను పులకింప చేశారన్నారు ప్రతి ఒక్కరు దైవ నామస్మరణ వల్ల మానసిక ప్రశాంతతను పొందటమే గాక ఇటువంటి మహోత్కరమైన దైవ కార్యాలలో పాల్గొనడం ఆ పరమేశ్వరుని కృపకు పాత్రులౌతారని అన్నారు . ఈసందర్భంగా సోమవారం వేలాది మందికి అన్న దాన కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు

## జేఈఈ లో జిల్లా టాపర్ గా మోడరన్ విద్యార్థిని సంజన. విద్యాస్థానం... విజేతల ప్రస్థానం మోడరన్ ప్రత్యేకత.

రామచంద్రపురం, ఫిబ్రవరి 16( శ్రీచక్ర)ప్రతిష్టాత్మక జేఈఈ సెషన్ -1 లో 97.5 పర్సంటైల్ సాధించి డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రామచంద్రపురం మోడరన్ కాలేజీ విద్యార్థిని పి.వి.వి.ఎస్.ఎస్.ఎస్ సంజన ప్రథమ స్థానంలో నిలిచింది. ఈమేరకు సోమవారం విడుదల చేసిన జేఈఈ ఫలితాల్లో సంజన టాపర్ గా నిలవడంతో మోడ్రన్ విద్యాసంస్థలు దుందుభి మోగించి ఔరా అనిపించింది.బడ్జెట్ కాలేజీల పరిధిలో డిస్టిక్ టాపర్ గా నిలిచిన చిరంజీవి పి. వి. వి.ఎస్. ఎస్.ఎస్.సంజన కు ఈసంధర్బంగా మోడరన్ అధినేత జి వి రావు అభినందనలు తెలియజేశారు.ఈసందర్బంగా రావు మాట్లాడుతూ లాభాపేక్ష కోసం ఆలోచించకుండా విద్యార్థుల్లో ప్రతిభ సృజనాత్మకతను వెలికితీసేందుకు మోడరన్ విద్యాసంస్థల ఎల్లవేళలా కృషిచేస్తున్న పేర్కొన్నారు.ఇందుకు తమ విద్యార్థిని సంజన జిల్లా టాపర్ గా నిలవడమేనన్నారు.లక్షల ఫీజు కన్నా లక్షణమైన ఫలితాలే మా లక్ష్యం అంటూ మరోసారి రుజువు చేసిన కార్పోరేట్ కల్చర్ లో కూడా వరుస విజయాలతో హల్చల్ చేస్తున్న మోడరన్ జూనియర్ కాలేజీ ప్రత్యేక అని రావు ఈసంధర్బంగా స్పష్టం చేశారు.



# చెరువుకట్టుపై రోడ్డును శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందుల





మార్కాపురం ఫిబ్రవరి 16 శ్రీ చక్రమార్కాపురం పట్టణంలోని చెరువు కట్టపై ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి మరియు మార్కాపురం మండలం రాయవరం గ్రామం మార్కాపురం రైల్వే స్టేషన్ ప్రాంగణం నందు మహా శివరాత్రి సందర్భంగా రైల్వే స్టేషన్ టాక్సీ స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభోత్సవానికి హాజరైన మార్కాపురంశాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి మరియు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మెగామెడికల్క్యాంపు కార్యక్రమాన్ని అభినందించిన ఎమ్మెల్యే కందుల




మార్కాపురం ఫిబ్రవరి 16 ( శ్రీ చక్ర)మార్కాపురం:×మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం పాదయాత్రగా వెళ్తున్న శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఒవవ ఖష్త్రజీతీఎజీ సహకారంతో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల పట్టణంలో ఈ నెల 14వ తేదీ నుండి ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించిన విషయం తెలిసిందే. భక్తుల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మహత్తర సేవా కార్యక్రమం భక్తులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మెడికల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద దోర్నాలలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశ్యం, భక్తులకు అందిస్తున్న వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ, వైద్య పరీక్షలు తదితర వివరాలను ఎమ్మెల్యేకి వివరంగా తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల.. ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్రగా వెళ్లే శివభక్తులకు వైద్య సేవలు అందించడం ఒక గొప్ప సేవా కార్యక్రమమని, భక్తుల ఆరోగ్య రక్షణ కోసం ట్రస్ట్ తీసుకున్న ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భక్తుల పట్ల సేవాభావంతో పనిచేస్తున్న ట్రస్ట్ సభ్యుల సేవాస్ఫూర్తి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ రీ గుంటక సుబ్బారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు కాకర్ల శ్రీనివాసులు, ట్రస్ట్ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు .శివుని దివ్య ఆశీస్సులతో, “మానవ సేవే మాధవ సేవ” అన్న భావనతో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపు భక్తుల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ సేవాస్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోంది.

# రాష్ట్రంలో అరాచక పాలన : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, ఫిబ్రవరి 16 : రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో విచిత్రమైన పాలన నడుస్తోందని, అడుగడుగునా అరాచకాలు, దాడులు జరుగుతున్నాయన్నారు. బీజేపీ పార్టీ కేసీఆర్ ను చూసి భయపడుతుందని, అందుకే రేవంత్ రెడ్డితో చేతులు కలిపిందని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్‌పై కాళేశ్వరం, ఈ కార్ రేస్ విషయంలో పెట్టిన కేసులన్నీ పనికిమాలిన కేసులేన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్నికల సంఘం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నదని, ఎన్నికల సంఘం కాంగ్రెస్‌కు బీ టీమ్‌లా వ్యవహరిస్తోందని ఆరోపించారు.మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికైనా నేడు సైతం చాలా చోట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లపై దాడులు, కిడ్నాప్‌లు జరిగాయన్నారు. కాంగ్రెస్ బీజేపీ తోడు దొంగలు. ఈ రెండు పార్టీలు చేతులు కలిపాయి. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో చాలాచోట్ల పొత్తులు పెట్టుకున్నయ్. బీజేపీ, కాంగ్రెస్ కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నయని దుయ్యబట్టారు. కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నా, ఎన్ని దాడులు చేసినా, ఎన్ని కేసులు పెట్టినా తమ కార్యకర్తలు వీరోచితంగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే అన్ని రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని, రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. అది ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేశాం, సగానికి పైగా పంచాయతీలను గెల్చుకున్నట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తిరుమలగిరి మున్సిపాలిటీలో రూ.33 కోట్లు అభివృద్ధి నిధులు సాంక్షన్ చేపిస్తే వాటిని అన్నింటినీ ఆపి వేశారన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే సామేల్ తో నియోజకవర్గంలో దందాలు, దోపిడీలు, దాడులు ఎక్కువ అయినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడు ఎలాంటి దౌర్జన్యాన్ని చూడలేదన్నారు. దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూన్నారన్నారు. అయినా తామెవరికీ భయపడమని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ పోరాటం చేసినోళ్లం, ఈ కాంగ్రెస్ దొంగలకు భయపడే ప్రసక్తే లేదని, వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తిలో గెలిచి చూపిస్తామని, తెలంగాణకు కేసీఆర్ మాత్రమే శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలోవిదేశీ వస్తువు వద్దు. స్వదేశీ వస్తువు ముద్దు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి బొంతల కృష్ణ వెల్లడి



మార్కాపురం ఫిబ్రవరి 16( శ్రీ చక్ర)మార్కాపురం పట్టణం నందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విదేశీ వస్తు వద్దు స్వదేశీ వస్తు ముద్దు అన్న చందంగా సోమవారం సీనియర్ బిజెపి నాయకులైనటువంటి. భారతీయ జనతా కిసాన్ మోర్చా,. మాజీ,రాష్ట్ర కోశాధికారి, బొంతల కృష్ణ ఆధ్వర్యంలో. పట్టణంలోని పేరంబజార్ నుండి. ఇంటి ఈ ప్రచారంలో భాగంగా. స్వదేశీ వస్తువులను ప్రేమించమనే నినాదంతో, రాష్ట్రస్థాయి, సీనియర్ నాయకులు శాసనాల సరోజిని,మరియు మార్కాపూర్ నియోజకవర్గ మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిన్నయ్య. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్లాకుల సుబ్బారావు, మరియు టౌన్ బిజెపి వైస్ ప్రెసిడెంట్ చలువాది మురళి గారు. సోషల్ మీడియా కన్వీనర్ ధోగోపర్తి రమేష్ అయినటువంటి బిజెపి వారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగినది. ఈ ప్రచారానికి పెద్ద ఎత్తున పాల్గొన్న పట్టణ ప్రజలు. మంచి పరిణామంగా భావిస్తున్న పట్టణ మహిళలు..

## మార్కండేయ స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జంకె



మార్కాపురం ఫిబ్రవరి 16 శ్రీ చక్రమార్కాపురం జిల్లా మార్కాపురం పట్టణంలోవెలసినశ్రీమార్కెణ్డేశ్వరస్వామి వారిని(శివాలయం ) దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి న .మాజీ ఎమ్మెల్యే మరియు వైఎస్ఆర్పార్టీ.నెల్లూరుపార్లమెంట్ .పరిశీలకులు.జంకె వెంకట్ రెడ్డి కి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో. నిర్వహించి. అనంతరంవేద ఆశీర్వాదములుతీసుకున్నారు. .అనంతరం.తీర్థప్రసాదాలు అందజేసిన దేవస్థాన అర్చకులు

## బొచ్చ ను వ్యంగంగా మాట్లాడం ఇది సరైనది కాదు జంకె



మార్కాపురం ఫిబ్రవరి 16 శ్రీ చక్రమార్కాపురం జిల్లా మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు వెంకీ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ.ఒక శాసన మండలి ప్రతిపక్షనేత.బొత్ససత్యనారాయణ పై బాడీ షేమింగ్ చేస్తూ ఆయనపై అవమానకంగా మాట్లాడిన టీడీపీ పార్టీ కి సంబందించిన ఒక కార్యకర్త కిరాక్ ఖీఖ కించపరిచే విధంగా మాట్లాడం సరికాదురాజకీయా విమర్శలు హుందాతనంగా ఉండాలి కానీ ఒకరిని కించపరిచే విదంగా, ఎగతాళి చేసే విధంగా ఉండకూడదు.. ఒక సీనియర్ నేత గొంతు నీ ఎగతాళి చేస్తూ వ్యక్తిగత హననం చెయ్యడం సరికాదు. అని ఆయనలో ఉన్నారు

## ‘రోగులకు మెరుగైన వైద్యం అందించాలి’ కట్టంగూర్ సర్పంచ్ శ్యామల శేఖర్


కట్టంగూర్, ఫిబ్రవరి 16 : ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ అన్నారు. సోమవారం కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను వైద్య సిబ్బంది, రోగులను అడిగి తెలుసుకున్నారు. ఔషధాల సరఫరా, సిబ్బంది హాజరు, శుభ్రత, వంటి అంశాలపై వైద్యాధికారి శ్వేతతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఆస్పత్రిలో శుభ్రత పాటించడంతో పాటు తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. ప్రజలు ఆరోగ్య కేంద్ర సేవలను వినియోగించుకోవాలని, చిన్న అనారోగ్య సమస్యలకే పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే చికిత్స పొందాలని సూచించారు.

# పోటీ చేయాలంటున్న కేడర్...

నెల్లూరు, ఫిబ్రవరి 16 తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రధాన ప్రతిపక్షాల తీరు మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. తెలంగాణలో అధికారాన్ని కోల్పోయినప్పటికీ, బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో గట్టి పోటీనిస్తోంది. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ, అనేక మున్సిపాలిటీలు , వార్డుల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. రాజకీయాల్లో అధికారం కోల్పోయిన వెంటనే చేతులెత్తేయకుండా, ఉనికిని చాటుకోవడంలో బీఆర్ఎస్ విజయవంతమైందని విశ్లేషకులు భావిస్తున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. సుమారు 730కి పైగా వార్డులను కైవసం చేసుకోవడమే కాకుండా, 15 మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ సాధించి, మరో 30 చోట్ల అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించింది. కేటీఆర్ , హరీష్ రావు వంటి నేతలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ క్యాడర్‌ను ఉత్తేజపరచడం పార్టీకి ప్లస్ పాయింట్ అయింది. అధికార పక్షం ప్రలోభాలను ఒత్తిళ్లను తట్టుకుని బీఆర్ఎస్ నిలబడటం చూస్తుంటే, ఆ పార్టీ ఇంకా తన పట్టును పూర్తిగా కోల్పోలేదని అర్థమవుతోంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. వచ్చే నెలలో సర్పంచ్ , మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయన్న ప్రచారం ఉన్నప్పటికీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ స్థాయి సన్నాహాలు కనిపించడం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత అనేక మంది కీలక నేతలు పార్టీని వీడటం , మౌనంగా ఉండిపోవడం జగన్ మోహన్ రెడ్డికి అతిపెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ఓట్ల తొలగింపు జరుగుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు.. ఎన్నికలను బహిష్కరించాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కొన్ని ఎన్నికలను బహిష్కరించిన వైసీపీ, ఇప్పుడు స్థానిక పోరుకు కూడా దూరంగా ఉంటే అది ఆత్మహత్య సదృశమే అవుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో వైసీపీ కూడా బీఆర్ఎస్ నుండి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉంది. ఎన్నికల నుంచి తప్పుకోవడం వల్ల ప్రత్యర్థులకు ఏకగ్రీవ విజయాలను కట్టబెట్టినట్లవుతుంది. మిగిలి ఉన్న కేడర్ కూడా ఇతర పార్టీల వైపు చూసే అవకాశం ఉంది. ఏపీలో వైసీపీ నేతల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. మాజీ మంత్రులు , ఎమ్మెల్యేలు స్థానిక ఎన్నికల బాధ్యతను తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఎదురయ్యే ఇబ్బందులను ఎదుర్కోలేమనే భయం కొందరిలో ఉంటే, భవిష్యత్తుపై నమ్మకం లేక మరికొందరు మౌనంగా ఉన్నారు. ఇదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ నాయకత్వం తమ అభ్యర్థులకు అండగా నిలబడి, చట్టపరమైన , రాజకీయ పోరాటాలు చేస్తోంది. ఈ విధమైన ధైర్యం వైసీపీ అధినాయకత్వం ప్రదర్శించకపోతే, స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పార్టీ మరింత బలహీనపడే ప్రమాదం ఉంది.ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి పునాదుల వంటివి. అక్కడ బలపడితేనే వచ్చే సార్వత్రిక ఎన్నికలకు దారులు సుగమం అవుతాయి. బీఆర్ఎస్ పార్టీ ఈ సత్యాన్ని గ్రహించి పోరాడుతోంది. వైసీపీ కూడా బహిష్కరణలు, ఆరోపణలకే పరిమితం కాకుండా, తమకున్న 40 శాతం ఓటు బ్యాంకును కాపాడుకోవాలంటే ఎన్నికల బరిలో నిలవక తప్పదన్న అంచనా

## ఎమ్మెల్యేలకు సీఎం స్వీట్ వార్నింగ్

విజయవాడ, ఫిబ్రవరి 16 సెంబ్లీలో మీడియాతో చిట్ చాట్ లో పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. కీలక వ్యాఖ్యలు చేశారు చంద్రబాబు. పార్టీ ఎమ్మెల్యేలకు చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. మారకపోతే మీకే నష్టం అని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్ లో ఇచ్చే నివేదిక ద్వారా వారిని వారికి అద్దంలో చూపిస్తున్నా అని చెప్పారు. 95–96 మాదిరిగానే ఈసారి నిక్కచ్చిగా ఉంటానని చంద్రబాబు స్పష్టం చేశారు. మొత్తం 9 పేరా మీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా అని తెలిపారు. వారికి తెలియని ఇంకొన్ని పేరా మీటర్లు కూడా తన దగ్గర ఉన్నాయన్నారుసిఎం చంద్రబాబు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసారు. ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ప్రవేశపెట్టామన్నారు. వైసీపీ విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని, ఇబ్బందులు అధిగమించిన ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సమస్యలు అయితే మాత్రం ఇంకా చాలా ఉన్నాయి.. ఆదాయం తక్కువ ? ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చిందన్నారు. కేంద్రం సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం.. వ్యవసాయం నుంచి ఎక్కువ ఆదాయం రావాలని ఆకాంక్షించారు. సేవా రంగంలోనూ ఆదాయం మరింత పెరగాలి.. ఒంగోలు పాలకు, అనంతపురం పండుకు ఎంతో డిమాండ్ ఉందని తెలిపారు. ఈ రెండింటి రుచి మరెక్కడా రాదు.. రెండు మూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. అప్పటికి పూర్తిగా గాడిలో పడతాం.. రెండు మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని పేర్కొన్నారు. అమరావతి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నామని పేర్కొన్నారు. ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్ వల్ల యాక్సిస్ మరింత పెరుగుతుందన్నారు సిఎం.రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే.. హార్టికల్చర్ హబ్ కు రూ. 30 వేల కోట్లు కేటాయించడం బాగుందని తెలిపారు. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదన్న ఆయన.. పశుగ్రాసం, నీళ్లను రైళ్లలో తరలించిన సందర్భాలు ఉన్నాయన్నారు. 2014 ? 19 మధ్య కూడా రైన్ గన్స్ తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది..అప్పుడే హంద్రీనీవాను సీరియస్గా తీసుకున్నామని, దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి.. రాయలసీమలో పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు.ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్లో ఇచ్చే నివేదిక వారి పని తీరుకు నిలువుటద్దమని తెలిపారు. నేను గతంలో ఉన్నట్లే నిక్కచ్చిగానే ఉంటా.. మారకపోతే వాళ్లకే నష్టమని హెచ్చరించారు. మొత్తం తొమ్మిది పేరా మీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నానని.. వారికి



తెలియని ఇంకొన్ని పేరా మీటర్లు కూడా నావద్ద ఉన్నాయన్నారు. లోకేష్ తన పని తాను చేస్తున్నాడు.. నా పని నేను చేస్తున్నా అని.. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్ భయం ? భక్తిలా ఉండాలంటూ చెప్పుకొచ్చారు.

## వల్లభనేని వంశీకి షాక్

విజయవాడ, ఫిబ్రవరి 16 గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రాజకీయ భవిష్యత్తు విషయంలో ఇప్పుడు ఆసక్తి నెలకొంది. 2019లో పార్టీ మారిన ఆయన.. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ విషయంలో అనుసరించిన వైఖరి ఇప్పుడు ఆయనకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది అనే మాట వాస్తవం. ఇక ప్రస్తుతం వైసీపీలో ఉన్న వల్లభనేని వంశీ మోహన్.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అనే దానికి సంబంధించి స్పష్టత రావటం లేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత, ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిన వంశీ, మళ్లీ వెనక్కు తగ్గినట్లుగానే కనబడుతోంది.అయితే గ్రామాల్లో ఆయనకు కొంత ఫాలోయింగ్ ఉండటంతో, వంశీ ప్రజల్లోకి వెళ్లాలని ఆ పార్టీ అధిష్టానం కూడా కోరుతున్నప్పటికీ వంశీ దూకుడు ప్రదర్శించడం లేదు. కేసులు భయం కారణంగా వంశీ వెనక్కు తగ్గుతున్నట్లుగా స్పష్టంగా అర్థం అవుతుంది. వచ్చే ఎన్నికల నాటికి గన్నవరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలి అంటే.. కచ్చితంగా వంశీ ప్రజల్లోకి రావాలని, ఆ పార్టీ కార్యకర్తలు కూడా కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకోవాల్సిన అవసరం కూడా వంశీ పై ఉంది.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణల విషయంలో, కూడా వంశీ కాస్త దూకుడు ప్రదర్శించాలని ఆ పార్టీ నాయకత్వం కోరుతోంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వంశీ బయటకు రావడానికి ఇష్టపడటం లేదు. దీనితో గన్నవరం నియోజకవర్గంలో, ఇన్చార్జిను మార్చాలనే ఆలోచనలో కూడా పార్టీ అధిష్టానం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తిస్థాయిలో కసరత్తు కూడా చేశారని, అయితే ఒకరిద్దరి నేతలు అధినేత వైఎస్ జగన్ వద్ద నియోజకవర్గ పరిస్థితిని ప్రస్తావించడంతోనే వెనక్కు తగ్గినట్లుగా తెలుస్తోంది.

### ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై పిర్యాదు

తాండూరు,ఎన్నికల కోడ్ ఉల్లంఘించాదని తాండూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేసాసిన తాండూరు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ముగియక ముందే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లి ఎన్నికల కోడ్ ఉల్లంఘించాదని పోలీసులకు బీఆర్ఎస్ సీనియర్ నేత శ్రీశైల్ రెడ్డి ఫిర్యాదు చేసారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని దీంతో జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నేతల మీద అక్రమ కేసులు పెడుతున్నారని, మా మీద ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటామని శ్రీశైల్ రెడ్డి అన్నారు.

## సైలెంట్ మోడ్ లోకి కొట్టు సత్యనారాయణ

ఏలూరు, ఫిబ్రవరి 16 పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సీనియర్ నేత అలకపాన్పు వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించడంతో.. మాజీ డిప్యూటీ సీఎం, కొట్టు సత్యనారాయణ పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. పార్టీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ పోస్ట్ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకూ ప్రజాపక్షంగా గానీ, పార్టీ పరంగా గానీ ఆయన గొంతు వినిపించకపోవడంతో, కొట్టు అలకపాన్పు ఎక్కినట్లు చర్చే జరుగుతోంది.వడ్డీ రఘురామ్ నాయుడుకు వైసీపీ అధిష్టానం తాడేపల్లిగూడెం అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా నియమించడంతో ఒక్కసారిగా సీన్ మారిపోయింది. అయితే కొట్టు మద్దతు ఇస్తారా, లేదా అన్న డైలమా కొనసాగింది. కానీ క్యాడర్ ఆయన మద్దతు ఉన్నా, లేకున్నా, ముందుకు వెళ్లడం తప్పదంటూ కొత్త రథసారథికి స్వాగతం పలకడం, నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని సక్సెస్ చేయడంతో..కొట్టు డైలమాలో పడిపోయారట.ఈ సమావేశానికి ఇదే తాడేపల్లిగూడెంలో ఉండి కూడా కొట్టు సత్యనారాయణ హాజరుకాకపోవడం హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా పార్టీ అధ్యక్షుడితో కలిపి వడ్డీ రఘురామ్ స్వయంగా కొట్టు సత్యనారాయణ నివాసానికి వెళ్లి మరీ, పార్టీ సమావేశానికి రావాలని ఆహ్వానించినా, ఆయన గైర్హాజరు కావడంపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారట. తాడేపల్లిగూడెం, పెంటపాడు మండల అధ్యక్షులు కూడా సమావేశానికి రాకపోవడంతో, వారిపై వేటు తప్పదేమోనన్న చర్చ మొదలైంది.తాడేపల్లిగూడెంలో క్యాడర్‌ను బలోపేతం చేసే పనిలో పడ్డారట వడ్డీ రఘురామ్. పార్టీ ఇంచార్జ్ బాధ్యతలు నుంచి తొలగించిన తర్వాత ఎక్కడా కనపడని కొట్టు సత్యనారాయణ..భీమవరం పర్యటనకు వెళ్లిన వైసీపీ అధినేత జగన్‌కు స్వాగతం పలికారు. ఆ సమయంలో కొట్టు సత్యనారాయణతో జగన్ కాస్త సీరియస్‌గానే వ్యవహరించినట్లు టాక్. అధిష్టానం నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందేనని చెప్పినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో, ఆ తర్వాత టీడీపీలో, ఆ తర్వాత వైసీపీలో చేరి ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా కూడా పనిచేసిన కొట్టు సత్యనారాయణ నెక్స్ట్ స్టెప్ ఏంటనేది ఆసక్తికరంగా మారింది. ఓవైపు నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే ఉండటంతో ఆ పార్టీలోకి వెళ్లే ఛాన్స్ లేదంటున్నారు. ఇక టీడీపీలోకి వెళ్ళాలనుకున్నా..కొట్టు సత్యనారాయణను అంత తేలికగా పార్టీలోకి చేర్చుకోరని, పసుపు కండువా కప్పే అవకాశమే ఉండదని ప్రచారం జరుగుతోంది. దీంతో కొట్టు రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్న టాక్ వినిపిస్తోంది.తాడేపల్లిగూడెం వైసీపీలో రెండు వర్గాలు ఉండగా..కొట్టు సత్యనారాయణకు వైసీపీ అధిష్టానం చెక్ పెట్టడంతో..ఇక నియోజకవర్గంలో పార్టీ దూకుడుకు ఎలాంటి అడ్డంకులు ఉండబోవని క్యాడర్ హ్యాపీగా ఫీల్ అవుతోందట. గత ఎన్నికలకు ముందే కొట్టును తప్పించి ఉంటే..తాడేపల్లిగూడెంలో గెలిచే వాళ్లమంటూ పార్టీ పెద్దలకు చెప్పారట పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. దీంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ప్రతాపం చూపించండంటూ, నాయకులకు హితవు పలుకుతున్నారట వైసీపీ ముఖ్యనేతలు.కొత్త రథసారథి వడ్డీ రఘురామ్ అయినా అందర్నీ కలుపుకుని ముందుకెళ్తారో లేదో అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. అలక మీదున్న కొట్టు సత్యనారాయణ యాక్టీవ్ అవుతారా? లేక తనదారి తన చూసుకుంటారా అనేది క్యాడర్‌ను వెంటాడుతున్న ప్రశ్న. కొట్టుకు మద్దతుగా వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి గైర్హాజరైన మండల అధ్యక్షులపైనా వేటు వేస్తారా? వాళ్లిద్దరు కూడా వడ్డీ రఘురామ్‌తో కలిసి వస్తారా అనేది చూడాలి. ఇప్పటికైతే కొట్టు పొలిటికల్ ఫ్యూచర్‌లో డైలమాలో పడిందన్న చర్చ అయితే జరుగుతోంది.

## మూడు ప్రాంతాల్లో 3 ఎకనామిక్ రీజియన్స్

విజయవాడ, ఫిబ్రవరి 16 ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. బడ్జెట్ లో తాజాగా కీలక ప్రతిపాదనలు చేశారు. ప్రాంతాల మధ్య అసమానతలు తొలగించి, అన్ని జిల్లాల్లో సమాన వృద్ధిని సాధించడమే ఈ భారీ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం.మంత్రి పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో.. విజన్ స్వర్ణాంధ్ర 2047 అమలు కోసం ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చేందుకు, సమ్మిళిత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రాంతీయ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా విశాఖపట్టణం, అమరావతి, తిరుపతి రీజియన్లను రాష్ట్రానికి కీలకమైన గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించిందని చెప్పారు. నీతి ఆయోగ్‌తో కలిసి విశాఖపట్టణం ఎకనమిక్ రీజియన్ (వీఈఆర్)కి ఎకనమిక్ మాస్టర్ ప్లాన్ తయారు చేశామని చెప్పారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పోలవరం, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలు దీని పరిధిలోకి వస్తాయని చెప్పారువిశాఖపట్టణం ఎకనమిక్ రీజియన్ పరిధిలో ఏడు గ్రోత్ ఇంజిన్లు ఉన్నాయి. వీటిలో మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీసెస్, మౌలిక వసతులు, పట్టణీకరణ, వ్యవసాయంలో 41హై ఇంపాక్ట్ ప్రాజెక్టులు ఏర్పాటవుతాయని చెప్పారు. వాటికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ రంగాల నుంచి సమకూర్చుకుంటామని పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. అంతేకాదు.. మెట్రో రైల్ ప్రాజెక్టులు సహా వీఈఆర్ కి సంబంధించి సుమారు 28వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టు ప్రతిపాదనలు సమర్పిస్తున్నామని చెప్పారు.వీఈఆర్ తరహాలోనే అమరావతి ఎకనామిక్ రీజియన్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది. ఈ రీజియన్ పరిధిలోకి ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాలు రానున్నాయి. ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదం చేసే వనరులు.. గ్రోత్ ఇంజిన్లు, బలాల్ని గుర్తించేందుకు శాస్త్రీయ పద్ధతుల్లో సామాజిక, ఆర్థిక అధ్యయనం నిర్వహిస్తున్నామని బడ్జెట్ ప్రసంగంలో పయ్యావుల కేశవ్ తెలిపారు.వీఈఆర్, అమరావతి ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి తరహాలో.. రాయలసీమ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ ను ప్రభుత్వం సిద్ధం చేసింది. అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, కర్నూలు, నంద్యాల, ప్రకాశం, మార్కాపురం, శ్రీసత్యసాయి, తిరుపతి, వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని 303 మండలాల్లో 200పైగా గ్లోబల్ హార్టికల్చర్ హబ్స్ గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

## ఎన్నికలకు రెడీ అవుతున్న ఈసీ

విజయవాడ,, ఫిబ్రవరి 16 స్థానిక పోరు, మున్సిపల్ ఎన్నికలపై ఏపీలో ఇప్పటినుంచే రాజకీయ వేడి రాజుకుంటోంది. లోకల్ బాడీస్, మున్సిపాలిటీల గడువు దగ్గర పడుతుంది. దీంతో స్థానిక ఎన్నికలకు ఈసీ రెడీ అవుతోంది. ఏపీలో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగుస్తుంది.మార్చిలో..కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం ముగియనుంది. అందుకు తగ్గట్లుగానే స్టేట్ ఎలక్షన్ కమిషన్ అరేంజ్‌మెంట్స్‌ను స్పీడప్ చేసింది. మార్చిలో టెన్త్ ఎగ్జామ్స్ అయిపోయాక మొదట మున్సిపల్ ఎన్నికలకు..ఆ తర్వాత కొంత సమయం తీసుకుని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలని ప్లాన్ చేస్తున్నారట. దీంతో ఏపీ రాజకీయ వేడి రాజుకుంటోంది. గ్రామాల్లో ఎలక్షన్ హీట్ స్టార్ట్ అయింది.రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు మొదలెట్టింది. గత ఏడాది నుంచే ఏర్పాట్లలో బిజీ అయిపోయింది. అయితే జనగణన అడ్డంకిగా ఒకటి ఉందని ఆ మధ్య ప్రచారం జరిగింది. దాంతో ఎన్నికలు ఈ ఏడాది ఉండవేమో అని అనుకున్నారు. అయితే 2027 ఫిబ్రవరి 9 నుంచి 28 దాకా జనగణన ఉంటుందని అధికారులు ప్రకటించారు.స్థానిక ఎన్నికలు ముందుకు వచ్చాయి. యథావిధిగా షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరిపించాలని చూస్తున్నారట. మార్చి 9లోగా కార్పోరేషన్లు మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు చెందిన ఓటర్ల తుది జాబితాను ఫోటోలతో సహా రిలీజ్ చేయాలని ఎన్నికల సంఘం జిల్లాల అధికారులను ఆదేశించింది. ఆ తర్వాత ఓటర్ల జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల తేదీని ప్రకటిస్తారన్న టాక్ వినిపిస్తోంది.టీడీపీ 2014 నుంచి 2019 మధ్య అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించలేదు. అనేక కారణాలతో జాప్యం జరిగింది. చివరికి ఎన్నికల ముందు ఎందుకు అనుకుని వాయిదా వేశారు. అయితే ఈ సారి అధికారంలో కూటమి మాత్రమే లేదు, జనసేన బీజేపీ కూడా ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని వారంతా కోరుతున్నారు.ఎన్నికలు జరిగితే ద్వితీయ తృతీయ శ్రేణి నేతలకు స్థానికంగా పదవులు దక్కుతాయని అంటున్నారు. దాంతో చాలాకాలంగా ఈ ఎన్నికల కోసం అంతా వేచి చూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికలు పెట్టి తీరాలన్న భావన కూటమి పెద్దల్లో వ్యక్తం అవుతోందట. అయితే ముందుగా కార్పోరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికలు పెట్టి..ఆ తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో సర్కార్ ఉందంటున్నారు. ఆ నిర్ణయం వెనక కూటమి పెద్దల వ్యూహం ఉందని కూడా చర్చ జరుగుతోంది.పట్టణాలలో మొదటి నుంచి వైసీపీకి కొంత బలం తక్కువగా ఉంటుంది. పైగా కూటమి పార్టీలకు అనుకూలంగా ఓటర్లు ఉంటారని అంటుంటారు. దాంతో పట్టణాల నుంచే పల్లెల వైపుగా స్థానిక ఎన్నికల యుద్ధాన్ని తీసుకెళ్లాలని కూటమి పెద్దలు ఆలోచన చేస్తున్నారట. కూటమి పటిష్టంగా ఉంది. పైగా విద్యావంతులు తటస్థులు ఇలా విభిన్న వర్గాలు పట్టణాల్లో తమకు అనుకూలంగా ఉంటారని భావిస్తున్నారట. అయితే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు పెడితే వైసీపీకి అసలైన రాజకీయ యుద్ధంగానే ఉంటుందని అంటున్నారు.కూటమి పార్టీలు ఉమ్మడిగా వస్తే వారిని తట్టుకుని నిలవాల్సిన అవసరం వైసీపీకి ఎంతైనా ఉంది. వైసీపీ ధీటైన వ్యూహాలను రచించి..బలమైన అభ్యర్థులను బరిలోకి నిలబెట్టకపోతే ఇబ్బంది తప్పదన్న చర్చ జరుగుతోందట. అయితే అధికారంలో ఏ పార్టీ ఉంటే..స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకే అనుకూలంగా ఫలితాలు వస్తుంటాయి. అయినా సరే తమ ఉనికి కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత విపక్షంపైన ఉంటుంది.

## పురుషామృగ వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి

తిరుపతి, 2026 ఫిబ్రవరి 16,తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదో రోజైన సోమవారం ఉదయం కామాక్షి సమేత శ్రీ సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. విశేషంగా భక్తులు వాహన సేవకు విచ్చేసి కర్పూర హారతులు సమర్పించారు.కాగా అర్ధరాత్రి 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు. ఉదయం 8 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమైంది. ఉదయం 11 గంటల నుండి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, గంధం, పన్నీరు, విభూదితో స్నపనం నిర్వహించారు.

## యువత క్రీడల్లో రాణించాలి.


కమాన్ పూర్ , యువత క్రీడల్లో రాణించాలి అని కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయిలవైన మల్లేష్ అన్నారు. పెంచికల్పేట గ్రామంలో ఆదివారం రాత్రి శివరాత్రి సందర్భంగా సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేశారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పిడుగు రాజు,విష్ణు,రాఖీ పెగడపల్లి,ఇరుగురాల శ్రీధర్ ఆధ్వర్యంలో ఐలవేని మల్లేష్ టోర్నమెంట్ స్పాన్సర్ గా వ్యవహరించిన నైట్ సర్కిల్ క్రికెట్ టోర్నీలో విజేతలుగా పిడుగు రాజు కెప్టెన్ గా వ్యవహరించిన టీం అనవేన మహేష్, అనవేన రవి,కుంభం మధు, కలవేన ప్రశాంత్,ధబ్బేట శేషు, అనవేన రవి మొదటి విజేతలుగా, మరియు రాఖీ పెగడపల్లి కెప్టెన్ గా వ్యవహరించిన టీం ఇరుగురాల శ్రీధర్,రోహిత్,చక్రి, బానేశ్, అనవేన వేణు,మనోహర్,పల్లె ఈశ్వర్ రన్నరప్ విజేతలుగా నిలిచారు.టోర్నీ లో గెలిచిన విజేతలకు టోర్నీ స్పాన్సర్ గా వ్యవహరించిన ఐలవేన మల్లేష్ మనీ ప్రైజ్ అమౌంట్ తో పాటు ట్రోఫీ లు అందచేసి కృతజ్ఞతలు తెలియచేశారు.అలాగే టోర్నీలో పాల్గొన్న టీం సభ్యులు అందరు మరియు నిర్వాహకులు ఇటువంటి టోర్నీకి స్పాన్సర్ గా వ్యవహరించి యువతను క్రీడాకారులను ప్రోత్సహించినందుకు ఐలవేన మల్లేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.

# పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చుతున్నారా.. ఒక్కసారి ఇవి తెలుసుకోండి.



నెయ్యి అనేది భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన భాగం. ఇది ఆహారం రుచిని పెంచడమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా కలిగి ఉంటుంది. పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల ఎదుగుదల , ఆరోగ్యానికి నెయ్యి ఎంతో ఉపయోగపడుతుంది. నెయ్యి దాని ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చూద్దాం.. నెయ్యిలోని పోషక విలువలు: నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. నెయ్యిలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధికి చాలా అవసరం. నెయ్యిలో విటమిన్ ం, విటమిన్ ఆ, విటమిన్ ఇ మరియు విటమిన్ ఐ వంటి కొవ్వులో కరిగే విటమిన్లు ఉంటాయి. విటమిన్ ం కంటి చూపుకు, రోగనిరోధక శక్తికి , కణాల వృద్ధికి తోడ్పడుతుంది. విటమిన్ ఆ ఎముకల ఆరోగ్యానికి మరియు కాల్షియం శోషణకు ముఖ్యం. విటమిన్ ఇ ఒక యాంటీఆక్సిడెంట్, ఇది కణాలను నష్టం నుండి రక్షిస్తుంది. విటమిన్ ఐ రక్తం గడ్డకట్టడానికి అవసరం. నెయ్యిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి. నూతన ఈవో, ఏఈవో - ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?" పిల్లలకు నెయ్యి ప్రయోజనాలు: నెయ్యిలో ఉండే ఒమేగా-3 మరియు ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు పిల్లల మెదడు అభివృద్ధికి చాలా అవసరం. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతాయి. నెయ్యిలో ఉండే విటమిన్ ం, విటమిన్ ఇ మరియు యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి పిల్లలను ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది , ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే విటమిన్ ఆ ఎముకలను బలంగా చేయడానికి , కాల్షియం శోషణకు సహాయపడుతుంది. నెయ్యిలో కేలరీలు , కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లలకు తక్షణ శక్తిని అందిస్తాయి. నెయ్యి చర్మాన్ని మృదువుగా , తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. సన్నగా ఉన్న పిల్లలు ఆరోగ్యకరమైన బరువు పెరగడానికి నెయ్యి సహాయపడుతుంది. ఖీవఞనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "నేటినుండి వీరింటికి ధనలక్ష్మి.. దండోరా వేసి చెప్పిన గజకేసరి రాజయోగం" పిల్లలకు నెయ్యి ఎలా ఇవ్వాలి? పిల్లలు ఘనాహారం తినడం మొదలుపెట్టిన వెంటనే నెయ్యిని వారి ఆహారంలో చేర్చవచ్చు. 7 నెలల వయస్సు ఉన్న పిల్లలకు 3-4 చుక్కల నెయ్యిని ఆహారంలో కలపవచ్చు. 1 సంవత్సరం వయస్సు ఉన్న పిల్లలకు 1 టీస్పూన్ నెయ్యిని ఆహారంలో కలపి తినిపించవచ్చు. నెయ్యిని అన్నం, పప్పు, కూరలు, రోటీ వంటి ఇతర ఆహార పదార్థాలలో కలిపి తీసుకోవడం మంచిది. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: చరిత్రలో చీకటి రోజు: పాపం మూట గట్టుకున్నారు" నెయ్యిని మితంగా ఇవ్వాలి. అధికంగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం , ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పిల్లలకు స్వచ్ఛమైన ఆవు నెయ్యిని మాత్రమే ఇవ్వాలి. కొన్ని సందర్భాలలో, నెయ్యి పిల్లలకు పడకపోవచ్చు. అటువంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలెర్జీలు ఉన్న పిల్లలకు నెయ్యి ఇచ్చే ముందు జాగ్రత్త వహించాలి. అపోహ లు-వాస్తవాలు: నెయ్యి ఆరోగ్యానికి హానికరం అనేది ఒక అపోహ మాత్రమే. వాస్తవంగా స్వచ్ఛమైన నెయ్యి ఆరోగ్యానికి మంచిది. నెయ్యిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు పెరగడానికి కారణమవుతుందని భావిస్తారు. కాని మితంగా తీసుకుంటే బరువు నియంత్రణకు సహాయపడుతుంది. పిల్లలకు నెయ్యిని మితంగానే అందించాలి. నెయ్యి పిల్లలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం మరియు సరైన వయస్సులో ప్రారంభించడం ముఖ్యం. ఏదైనా సందేహం ఉంటే వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం.

# మూత్రం వస్తున్నా ఆపుకుంటున్నారా.. అయితే మీ కిడ్నీలు ఎంత డేంజర్‌లో పడతాయో తెలుసా?



మూత్రం వస్తున్నా ఆపుకుంటే కలిగే సమస్యలు చాలా తీవ్రంగా ఉంటాయి. చాలా మందికి ఏదో ఒక సందర్భంలో ఈ అనుభవం ఎదురై ఉంటుంది. ప్రయాణాల్లో ఉన్నప్పుడు, మీటింగ్‌లో ఉన్నప్పుడు లేదా మరేదైనా కారణం చేత మూత్రాన్ని ఆపుకోవడం అనివార్యం కావచ్చు. కానీ ఇది తరచుగా జరిగితే ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం.మూత్రం ఎలా తయారవుతుంది?మన శరీరంలోని కిడ్నీలు రక్తాన్ని వడపోసి వ్యర్థ పదార్థాలను మరియు అదనపు నీటిని మూత్రంగా మారుస్తాయి. ఈ మూత్రం మూత్రాశయంలో నిల్వ చేయబడుతుంది. మూత్రాశయం నిండినప్పుడు, మెదడుకు సంకేతాలు వెళ్తాయి, అప్పుడు మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలుగుతుంది.రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి! మూత్రాన్ని ఆపుకుంటే కలిగే తక్షణ సమస్యలు:మూత్రాశయం నిండినప్పుడు కడుపులో నొప్పి కలుగుతుంది. మూత్రాశయం నిండినప్పుడు చాలా అసౌకర్యంగా ఉంటుంది. మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట కలగవచ్చు. ఇది ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకుంటే, తరువాత మూత్ర విసర్జన చేసేటప్పుడు నొప్పి లేదా మంట కలుగుతుంది."జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!"మూత్రాన్ని తరచుగా ఆపుకుంటే కలిగే దీర్ఘకాలిక సమస్యలు:యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ (ఖఎ): మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకుంటే బ్యాక్టీరియా మూత్రాశయంలో వృద్ధి చెందుతుంది, దీనివల్ల యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. దీని వల్ల మూత్ర విసర్జన సమయంలో మంట వచ్చే అవకాశం ఉంది. తరచుగా మూత్ర విసర్జన చేయాలనే కోరిక ఉంటుంది. కడుపు నొప్పి, జ్వరం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.కిడ్నీలో రాళ్లు: మూత్రాన్ని ఎక్కువసేపు ఆపుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. మూత్రంలో ఉండే ఖనిజాలు స్ఫటికాలుగా మారి రాళ్లుగా ఏర్పడతాయి. చాలా అరుదైన సందర్భాల్లో, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల కిడ్నీల పనితీరు కూడా దెబ్బతినవచ్చు.''శొంఠి ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు!"మూత్రాశయం బలహీనపడటం: తరచుగా మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రాశయం యొక్క కండరాలు బలహీనపడతాయి. దీనివల్ల మూత్రాన్ని నియంత్రించడం కష్టమవుతుంది. కొన్నిసార్లు, ఎక్కువసేపు మూత్రాన్ని ఆపుకోవడం వల్ల మూత్రం ఆపుకోలేని పరిస్థితి ఏర్పడవచ్చు.మహిళల్లో ఎక్కువ ప్రమాదం:పురుషులతో పోలిస్తే మహిళల్లో ఖఎ వచ్చే ప్రమాదం ఎక్కువ. దీనికి కారణం మహిళల యూరెత్రా (మూత్ర నాళం) పురుషుల యూరెత్రా కంటే పొట్టిగా ఉండటం. దీనివల్ల బ్యాక్టీరియా మూత్రాశయంలోకి సులభంగా చేరుతుంది.ఎంతసేపు ఆపుకోవచ్చు?సాధారణంగా, ఆరోగ్యకరమైన వ్యక్తి కొన్ని గంటల వరకు మూత్రాన్ని ఆపుకోగలడు. కానీ ఇది వ్యక్తి యొక్క శరీరం, తీసుకునే నీటి పరిమాణం, ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయండి. రోజుకు తగినంత నీరు త్రాగండి. కెఫైన్ , ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.మూత్రాన్ని ఆపుకోవడం ఒక సాధారణ విషయంగా అనిపించవచ్చు, కానీ ఇది ఆరోగ్యానికి చాలా హానికరం. కాబట్టి, మూత్ర విసర్జన చేయాలనే కోరిక కలిగిన వెంటనే మూత్ర విసర్జన చేయడం చాలా ముఖ్యం. తరచుగా ఖఎ వస్తున్నా, మూత్ర విసర్జన సమయంలో నొప్పి లేదా మంట ఉన్నా, మూత్రం ఆపుకోలేకపోతే. కడుపులో లేదా వెన్నులో నొప్పి ఉంటే వైద్యుడిని సంప్రదించండి.

# జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తింటున్నారా? అయితే జరిగేదిదే!

చాలామంది జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినకూడదు అని చెప్తూ ఉంటారు. మరి కొంతమంది జ్వరం వచ్చినప్పుడు చికెన్ తిన్నా ఏమీ కాదని, ఎలాంటి అనుమానాలు లేకుండా చికెన్ తినవచ్చునని చెబుతూ ఉంటారు. అయితే అసలు జ్వరం వచ్చినప్పుడు నాన్ వెజ్ తినొచ్చా? జ్వరంతో బాధపడుతున్న సమయంలో తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలా? వైద్యులు ఏం చెబుతున్నారు? ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జ్వరం వస్తే నాన్ వెజ్ తినొచ్చా ? జ్వరంతో బాధపడుతున్న సమయంలో నాన్ వెజ్ ఆహారాల జోలికి వెళ్ళకూడదు. చికెన్, మటన్ వంటి వాటికి దూరంగా ఉండాలని



చాలామంది చెబుతూ ఉంటారు, ఇక వైద్యులు కూడా జ్వరం వచ్చిన సమయంలో ఈజీగా డైజెస్ట్ అయ్యే ఆహారాలను మాత్రమే తీసుకోవాలని సూచిస్తారు. సాధారణంగా జ్వరం వచ్చిన సమయంలో మన శరీరంలో ఇమ్యూనిటీ బాగా తగ్గిపోతుంది, జీర్ణశక్తి కూడా మందగిస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట "సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి." నాన్ వెజ్ తింటే ఈ సమస్యలకు ఛాన్స్ అందుకే వైద్యులు నాన్ వెజ్ ఆహారాల కంటే సులభంగా జీర్ణం అయ్యే ఆహారాలను తీసుకోవాలని సూచిస్తారు. ఇక జ్వరం వచ్చిన సమయంలో మాంసాహారాన్ని తీసుకుంటే లివర్ పని తీరు మందగిస్తుంది. దీంతో జాండీస్ అయ్యే అవకాశం కూడా ఉంది. అందుకే జ్వరం వచ్చిన సమయంలో పచ్చ కామెర్ల సమస్య రాకుండా ఉండడం కోసం మాంసాహారాన్ని తీసుకోకుండా ఉంటేనే మంచిదని వైద్యులు చెబుతారు. చికెన్ తినొచ్చు కానీ... అలా తింటే ప్రమాదం మాంసాహారం మాత్రమే కాదు ఆయిల్ తో కూడిన కొన్ని రకాల ఆహారాలను కూడా తీసుకోకూడదు. త్వరగా జీర్ణమయ్యే తేలికపాటి ఆహారాలను తినడం వల్ల అవి త్వరగా జీర్ణమై శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. ఇక నాన్ వెజ్ లో చికెన్ తినడం సురక్షితమే అయినప్పటికీ విపరీతంగా మసాలాలు దట్టించి చేసిన నాన్ వెజ్ కూరలు మంచిది కాదని అవి జ్వరం వచ్చిన సమయంలో ఆరోగ్యానికి మరింత హాని చేస్తాయని చెబుతున్నారు. ఇలా చికెన్ తింటే పర్లేదు.. కానీ జాగ్రత్త అయితే ఒకవేళ తినాలి అనుకుంటే చికెన్ ను ఉడికించుకొని సూపు లాగా చేసుకుని తాగితే మంచిది. ఇవి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి. అలా కాకుండా కూరల లాగా వండుకొని తినడం బాగా మసాలాలు వేసి వండుకొని తినడం జీర్ణ సమస్యలకు కారణమవుతాయి. కనుక జ్వరం వచ్చినప్పుడు సాధ్యమైనంత వరకు నాన్ వెజ్ తినకుండా ఉంటేనే మంచిది.

# చలిగా ఉందని అతిగా కాఫీ తాగుతున్నారా? డేంజర్ జోన్లో పడ్డట్టే!

అసలే చలికాలం. చలి తీవ్రతను తట్టుకోవడానికి చాలామంది విపరీతంగా కాఫీలు, టీలు తాగుతూ ఉంటారు. వణికించే చలిలో వేడివేడిగా ఉండే కాఫీ తాగితే ఆ మజాయే వేరు అని ఫీల్ అవుతూ ఉంటారు. అయితే కాఫీ తాగడం కొంతమేరకు మంచిదే అయినప్పటికీ, అతిగా తాగితే మాత్రం అనారోగ్యాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. కాఫీ ఎక్కువ తాగితే ఏం జరుగుతుంది? అధికంగా కాఫీ తాగితే ఎటువంటి అనారోగ్యాలు వస్తాయి శరీరంలో ఏం జరుగుతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. అధికంగా కాఫీ తాగితే కొన్ని రకాల సమస్యలు శరీరంలో వస్తాయి. కాఫీ ఎక్కువగా తాగడం వల్ల ఎక్కువ సార్లు మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. కాఫీ అధికంగా తాగే వారిలో ఛాతిలో మంట వంటి కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.ఆ ఇద్దరికే ఛాన్స్, ముహూర్తం ఫిక్స్..!?" కాఫీ ఎక్కువ తాగితే దుష్ప్రభావాలు అధికంగా కాఫీ తాగడం మన జీర్ణవ్యవస్థ పైన ప్రభావాన్ని చూపిస్తుంది. కాఫీలో ఉండే కెఫెన్ జీర్ణాశయంలో అధికంగా ఆమ్లాలు ఉత్పత్తి అయ్యేలా చేసి ఎసిడిటీ బారిన పడేస్తుంది. దీని కారణంగా ఛాతీలో అసౌకర్యం కలుగుతుంది. కెఫిన్ శరీరంలో అధికంగా చేరితే రక్తపోటు పెరిగే అవకాశం ఉంది. కాఫీ తాగే వారు అధికంగా తాగకుండా ఉంటేనే మంచిది. హైబీపీ ఉన్నవారు ఎక్కువగా కాఫీ తాగుతున్నారా? హై బీపీ ఉన్నవారు ఎక్కువసార్లు కాఫీ తాగితే రక్తపోటు సమస్య పెరిగి దాని కారణంగా శరీరం పైన ప్రతికూల ప్రభావాలు వస్తాయి. ఇక అంతే కాదు మనం తినే ఆహారంలోని కాల్షియాన్ని మన శరీరం గ్రహించకుండా కెఫిన్ అడ్డుకుంటుంది. కాఫీ తాగిన తర్వాత గంటలోనే రక్తంలో కెఫీన్, అధికంగా చేరుతుంది. ఆ తర్వాత ఆరు గంటల పాటు మన రక్తంలోనే కెఫిన్ స్థాయిలు ఉంటాయి. కాఫీతో నిద్రలేమి సమస్య, డయాబెటిస్ రిస్క్ కాఫీ ని అధికంగా తాగడం వల్ల నిద్రలేమి సమస్య అంతేకాదు డయాబెటిస్ సమస్య కూడా వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రక్తంలో అధికంగా కెఫిన్ చేరకుండా ఉండాలంటే కాఫీని ఎక్కువ తాగకుండా ఉండాలి. ఎవరైనా కాఫీ తాగాలనుకుంటే రోజుకు రెండు కప్పుల కన్నా ఎక్కువ కాఫీ తాగకుండా ఉండడమే మంచిది.



# సన్నగా ఉన్నవారు బరువు పెరగాలంటే ? రోజూ ఇవి ట్రై చేయండి.

కొంతమంది జన్యుపరంగా సన్నగా ఉంటారు. మరికొందరికి పోషకాహార లోపం, జీర్ణ సమస్యలు, అధిక శారీరక శ్రమ, మానసిక ఒత్తిడి, కొన్ని ఆరోగ్య సమస్యలు (థైరాయిడ్, మధుమేహం) మొదలైన కారణాల వల్ల బరువు తక్కువగా ఉండవచ్చు. అయితే సన్నగా ఉన్నవారు ఆరోగ్యకరమైన రీతిలో బరువు పెరగడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. కేవలం కేలరీలు పెంచడం మాత్రమే కాకుండా, పోషకాలు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా బరువు పెరగవచ్చు. సన్నగా ఉన్నవారు బరువు పెరగడానికి తీసుకోవలసిన ఆహారాల గురించి వివరంగా తెలుసుకుందాం. బరువు పెరగడానికి పోషకాహారం యొక్క ప్రాముఖ్యత: బరువు పెరగాలంటే కేలరీలు ఎక్కువగా తీసుకోవాలి అనేది నిజం. కానీ, ఆ కేలరీలు జంక్ ఫుడ్ లేదా ప్రాసెస్ చేసిన ఆహారాల నుండి కాకుండా పోషకమైన ఆహారాల నుండి రావాలి. పోషకమైన ఆహారం కండరాల నిర్మాణం, ఎముకల బలం , మొత్తం ఆరోగ్యానికి తోడ్పడుతుంది. పాల ఉత్పత్తులు: పాలు ప్రోటీన్, కాల్షియం , విటమిన్ డి లకు గొప్ప వనరు. పెరుగు, చీజ్ , పనీర్ వంటి పాల ఉత్పత్తులు కూడా బరువు పెరగడానికి సహాయపడతాయి. పాలలో కేలరీలు , పోషకాలు అధికంగా ఉంటాయి. "రాత్రిపూట స్వెటర్ వేసుకొని పడుకుంటున్నారా? ఇది తెలుసుకోండి!" గుడ్లు: గుడ్లు ప్రోటీన్ యొక్క ఉత్తమ వనరులలో ఒకటి. వాటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఇతర పోషకాలు కూడా ఉంటాయి. గుడ్లను ఉడకబెట్టి లేదా ఆమ్లెట్‌గా తీసుకోవచ్చు. వెనుక : మాంసం ప్రోటీన్ , ఐరన్‌కు మంచి వనరు. చికెన్ , చేపలు మటన్ కంటే తక్కువ కొవ్వును కలిగి ఉంటాయి. మాంసాహారులు బరువు పెరగడానికి వీటిని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు. పప్పులు , కాయధాన్యాలు: పప్పులు , కాయధాన్యాలు ప్రోటీన్, ఫైబర్, ఖనిజాలకు మంచి వనరులు. రాజ్మా, శనగలు, పెసలు వంటివి బరువు పెరగడానికి సహాయపడతాయి. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "శరీరంలో ఆల్కహాల్ ఎంత సమయం ఉంటుంది.. మెదడు చేరితే డేంజరేనా?"ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ , ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని స్నాక్స్‌గా లేదా మీ భోజనానికి జోడించవచ్చు. బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, అవిసె గింజలు వంటివి మీ ఆహారంలో చేర్చుకోవచ్చు. పండ్లు : పండ్లలో విటమిన్లు, ఖనిజాలు ,ఫైబర్ ఉంటాయి. అరటిపండులో కేలరీలు అధికంగా ఉంటాయి. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కూరగాయలు : కూరగాయలలో విటమిన్లు, ఖనిజాలు , ఫైబర్ ఉంటాయి. బంగాళాదుంపలు, చిలగడదుంపలు కార్బోహైడ్రేట్‌లకు మంచి వనరులు. తృణధాన్యాలు : తృణధాన్యాలు కార్బోహైడ్రేట్లు , ఫైబర్‌కు మంచి వనరులు. బ్రౌన్ రైస్, ఓట్స్ , హోల్ వీట్ బ్రెడ్ వంటివి ఆరోగ్యకరమైన ఎంపికలు.

# స్పోర్ట్స్ న్యూస్

## మెరుపు తీగలా వచ్చిపోయాడు.. బాబర్ ఆజామ్‌పై అశ్విన్ సెటైర్స్!

పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ ఆజామ్‌పై టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. మెరుపు తీగలా వచ్చి వెళ్లిపోయాడని సెటైర్స్ వేసాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే.భారత్ నిర్దేశించిన 176 పరుగుల లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 114 పరుగులకు ఆలౌటైంది. హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా తొలి రెండు ఓవర్లలోనే పాకిస్థాన్ సైమ్ అయూబ్, సాహిబ్‌జా ఫర్హాన్, సల్మాన్ అలీ అఘా ఔటవ్వడంతో పాకిస్థాన్ తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఈ పరిస్థితుల్లో జట్టును ఆదుకునే బాధ్యత బాబర్ ఆజంపై పడింది. కానీ 31 ఏళ్ల బాబర్ ఆజామ్ తీవ్రంగా నిరాశపర్చాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్ అక్షర్ పటేల్ వేసిన ఐదో ఓవర్‌లో స్వీప్ షాట్ ఆడబోయి క్లీన్ బౌల్డ్ అయ్యాడు.దాంతో కేవలం ఏడు బంతుల్లో ఐదు పరుగులు మాత్రమే చేసి బాబర్ త్వరగానే పెవిలియన్ చేరాడు.



బాబర్ ఆజామ్ ఔటైన తీరుపై రవిచంద్రన్ అశ్విన్ సోషల్ మీడియా వేదికగా స్పందించాడు. పాపులర్ కామెంటేటర్, టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి తన వ్యాఖ్యనంలో తరుచూ చెప్పే అనే డైలాగ్‌తో బాబర్ ఆజామ్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించాడు.బాబర్ ఆజం నిష్క్రమణపై అభిమానులు కూడా తమదైన శైలిలో స్పందించారు. తెలుగు సినిమా సింహరాశిలోని ఫేమస్ డైలాగ్ అయిన 'మెరుపు తీగ వచ్చి పోమ్మా' అనే వ్యాఖ్యతో సెటైర్లు పేలుస్తున్నారు. బాలీవుడ్ చిత్రం 'దురందర్'లో భారత ఏజెంట్ పాకిస్థాన్‌ను నాశనం చేసినట్లుగా బాబర్ తన జట్టును నాశనం చేశాడని మరికొందరు ఫన్నీ కామెంట్స్ చేశారు.ఏడ మోపైత్రా నాయనా.. కుల్దీప్, ఇషాన్‌పై హార్దిక్ పాండ్యా అసహనం! (వీడియో)ఏడ మోపైత్రా నాయనా.. కుల్దీప్, ఇషాన్‌పై హార్దిక్ పాండ్యా అసహనంబాబర్ ఔటైన తర్వాత పాకిస్థాన్ ఇన్నింగ్స్ కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్(44) పోరాడినా ఫలితం లేకపోయింది. అతనికి ఇతర బ్యాటర్ల నుంచి మద్దతు లభించలేదు. దాంతో పాకిస్థాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించారు. భారత ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ కేవలం 40 బంతుల్లో 77 పరుగులతో కీలకమైన ఇన్నింగ్స్‌ను ఆడాడు. దాంతో అతనికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

## ఇషాన్, బుమ్రా కాదు.. ఆ పాక్ బౌలరే భారత్‌ను గెలిపించాడు!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా వరుసగా మూడో విజయాన్నందుకుంది. ఆదివారం ఏకపక్షంగా సాగిన గ్రూప్-ఏ పోరులో భారత్ 61 పరుగుల తేడాతో దాయదీ పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ ఇషాన్ కిషన్(40 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) విధ్వంసకర హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. భారత బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా(2/17), హార్దిక్ పాండ్యా(2/16), అక్షర్ పటేల్(2/29), వరుణ్ చక్రవర్తి(2/17) సమష్టిగా రాణించి భారత విజయంలో కీలక పాత్ర పోషించారు.ఇషాన్ కిషన్ సూపర్ బ్యాటింగ్‌తో భారత్ 176 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించగా.. బౌలర్ల ధాటికి పాకిస్థాన్ 114 పరుగులకే కుప్పకూలింది. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయానికి ఇషాన్ కిషన్, బౌలర్లు బుమ్రా, హార్దిక్, వరుణ్, అక్షర్ పటేల్ కారణం కాదని, పాకిస్థాన్ పేసర్ షాహీన్ షా అఫ్రిది వైఫల్యం భారత్‌కు విజయాన్నందించిందని క్రికెట్ల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆరుగురు స్పిన్నర్లను ఉపయోగించింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఓ జట్టు ఆరుగురు స్పిన్నర్లతో బౌలింగ్ చేయించడం ఇదే తొలిసారి. ఈ ఆరుగురు స్పిన్నర్లు 18 ఓవర్లు బౌలింగ్ చేయగా.. ఏకైక పేసర్‌గా బరిలోకి దిగిన షాహిన్ షా అఫ్రిది 2 ఓవర్లలో 31 పరుగులిచ్చుకున్నాడు.




ఒక వికెట్ కూడా తీసాడు. అయితే అది అతని క్రెడిట్ కాదు. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి అక్షర్ పటేల్ ధాటిగా ఆడే క్రమంలో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.అఫ్రిది వేసిన తన తొలి ఓవర్ తొలి బంతికే ఇషాన్ కిషన్ సిక్సర్ బాదాడు. ఈ షాట్ మ్యాచ్ మూమెంటమ్‌నే మార్చింది. స్లోగా ఉన్న వికెట్‌పై అత్యంత వేగంగా షార్ట్ పిచ్ బాల్ వేయడం ఇషాన్ కిషన్‌కు కలిసొచ్చింది. ఆ తర్వాత ఇషాన్ కిషన్ మరో బౌండరీ బాదగా.. తిలక్ వర్మ ఆఖరి బంతికి ఒక బౌండరీ కొట్టాడు. దాంతో 15 పరుగులు వచ్చాయి. దాంతో తొలి ఓవర్ వేసి మంచి శుభారంభం అందించిన సల్మాన్ అఘా కష్టం బుగ్గిపాలైంది.సల్మాన్ అఘా బౌలింగ్‌లో అభిషేక్ శర్మ డకౌటవ్వడంతో భారత్ 1/1తో నిలిచింది. ఈ పరిస్థితుల్లో షాహిన్ అఫ్రిది కాస్త కట్టడిగా బౌలింగ్ చేసుంటే భారత బ్యాటర్లపై ఒత్తిడి పెరిగేది. కానీ అతను పేలవ బౌలింగ్‌తో ధారళంగా పరుగులిచ్చుకున్నాడు. స్లోగా ఉన్న వికెట్‌పై నెమ్మదిగా బంతులు వేయకుండా వేగంగా వేసి మూల్యం చెల్లించుకున్నాడు.ఆ తర్వాత అఫ్రిదికి బంతినిచ్చేందుకు సల్మాన్ అఘా సాహసం చేయలేదు. ఆఖరి ఓవర్‌లో మరోసారి బంతి ఇవ్వగా.. శివమ్ దూబే ఫోర్, రింకూ సింగ్ 4, 6 బాదడంతో 16 పరుగులు వచ్చాయి. తర్వాత రెండు బంతులను వేగం తగ్గించి బౌలింగ్ చేసిన షాహిన్ అఫ్రిది ఓ రనౌట్‌తో పాటు వికెట్ తీసాడు. ముందు నుంచే ఇలా బౌలింగ్ చేసుంటే పాకిస్థాన్‌కు కలిసొచ్చేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్లోగా ఉన్న ఈ వికెట్‌పై భారత్ 160 పరుగుల్లోపే పరిమితమై ఉంటే మ్యాచ్ ఉత్కంఠగా మారేది. ఇదే విషయాన్ని మ్యాచ్ అనంతరం భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా తెలిపాడు.షాహిన్ షా అఫ్రిది వైఫల్యంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు షాహిద్ అఫ్రిది, షోయబ్ అక్తర్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అతని వైఫల్యం జట్టు పతనాన్ని శాసించిందని చెప్పారు. తన అల్లుడైనా సరే షాహిన్ అఫ్రిదిని జట్టు నుంచి తప్పించాలని షాహిద్ అఫ్రిది డిమాండ్ చేశాడు.

## ఈ విజయం వారికి అంకితం.. ఇషాన్ బ్యాటింగ్ అద్భుతం: సూర్యకుమార్ యాదవ్

దాయాదీ పాకిస్థాన్‌పై సాధించిన ఏకపక్ష విజయం యావత్ భారతావనికి అంకితమని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కొలంబో వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది.ఈ గెలుపుతో సూపర్-8 బెర్త్‌ను దక్కించుకోవడంతో పాటు పాక్‌పై తమ ఆధిపత్యాన్ని 8-1గా మార్చుకుంది. పూర్తిగా ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో ఏ దశలోనూ పాకిస్థాన్ కనీస పోటీ ఇవ్వలేకపోయింది.ఈ విజయానంతరం మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. జట్టు ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేశాడు. ఇషాన్ కిషన్ బ్యాటింగ్ అద్భుతమని కొనియాడిన సూర్య.. బౌలర్లు అసాధారణ ప్రదర్శన కనబర్చారని ప్రశంసించాడు. 'ఈ విజయం యావత్ భారత్‌కు అంకితం. మేం ఏ తరహా క్రికెట్ అయితే ఆడాలనుకున్నామో.. అదే ఆట ఆడాం. ఇషాన్ బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతం.గత కొన్ని మ్యాచ్‌లతో పాటు దేశవాళీ క్రికెట్‌లో ఎలా ఆడాడో అదే ఫామ్‌ను ఇక్కడ కూడా కొనసాగించాడు. జట్టు స్కోరు 0-1 వద్ద ఉన్నప్పుడు ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలి. ఇషాన్ ఆ పనిని అద్భుతంగా పూర్తి చేశాడు. బ్యాటింగ్‌లో మిడిల్ ఓవర్లలో కొంచెం తడబడ్డాం. కానీ టీ20 క్రికెట్




బ్యాటీనే అది. తిలక్, దూబే, రింకూ బ్యాటింగ్ చేసిన తీరు మెచ్చుకోదగ్గది.ముందుగా బ్యాటింగ్ చేసేటప్పుడు ఎంత స్కోరు సరిపోతుందో అంచనా వేయడం కష్టం. కానీ మేం 175 పరుగులు చేయగానే 15-20 పరుగులు ఎక్కువే చేశామని అనిపించింది. ఒకవేళ 155 పరుగులు చేసి ఉంటే మ్యాచ్ చాలా ఉత్కంఠగా ఉండేది. హార్దిక్ కొత్త బంతితో బాధ్యత తీసుకున్నాడు. బుమ్రా తనేందుకు ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలరో మరోసారి నిరూపించాడు.జట్టులోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం చూడముచ్చటగా ఉంది. ఇక మా తదుపరి ప్రయాణం గురించి రేపు ఆలోచిస్తాం. ఈ రాత్రి జట్టుతో కలిసి ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటాం. ఆపై అహ్మదాబాద్ చేరుకున్న తర్వాత తదుపరి వ్యూహాలు సిద్ధం చేసుకుంటాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 175 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(40 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. సూర్యకుమార్ యాదవ్(29 బంతుల్లో 3 ఫోర్లతో 32), శివమ్ దూబే(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 27) విలువైన పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో సైమ్ అయుబ్(3/25) మూడు వికెట్లు తీయగా.. ఉస్మాన్ తారిక్(1/24), సల్మాన్ అఘా, షాహిన్ షా అఫ్రిదిలకు చెరో వికెట్ దక్కింది.అనంతరం పాకిస్థాన్ 18 ఓవర్లలో 114 పరుగులకు కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వికెట్ కీపర్ ఉస్మాన్ ఖాన్(34 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 44) ఒక్కడే రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా(2/17), అక్షర్ పటేల్(2/29), వరుణ్ చక్రవర్తి(2/17), హార్దిక్ పాండ్యా(2/16) రెండేసి వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మ చెరో వికెట్ పడగొట్టారు.

## భారీ షాట్ కొట్టబోయి ఫర్హాన్ ఔట్.. కానీ హార్దిక్ పాండ్యా రియాక్షన్ చూశారా?




కొలంబో: టీ20 వరల్డ్‌కప్‌లో పాకిస్థాన్‌పై ఇండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే ఛేజింగ్‌లో పాకిస్థాన్‌కు ఫస్ట్ ఓవర్‌లోనే జలక్ తగిలింది. పాక్ ఓపెనర్ షాహిబ్‌జాదా ఫర్హాన్ ఔటయ్యాడు. 176 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు తొలి ఓవర్‌లోనే హార్దిక్ పాండ్యా(షాక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో బంతికే భారీ షాట్‌కు ప్రయత్నించాడు ఫర్హాన్. పుల్ షాట్ కొట్టాడతను. కానీ ఆ షాట్ మిస్‌టైం అయ్యింది. బంతి ఎక్కువగా పైకి లేచింది. బౌలింగ్ వేసిన హార్దిక్ మాత్రం అసలు ఆ బంతి ఎటువెళ్తుందో కూడా చూడలేదు. కనీసం కండ్లను కూడా ఆడించలేదు.ఫర్హాన్ కొట్టిన షాట్ మిస్‌టైం కావడంతో.. ఆ బంతి నేరుగా వెళ్లి మిడాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రింకూ సింగ్ చేతుల్లో పడింది. రింకూ ఈజీగా ఆ క్యాచ్ పట్టేశాడు. కానీ హార్దిక్ పాండ్యా మాత్రం కనీసం ఫీల్డర్ వైపు చూడలేదు. గాలిలోకి ఎగిరిన బంతి ఎటువెళ్తుందో కూడా అతను గమనించలేదు. బౌలింగ్ చేసి సూటిగా బ్యాటర్ వైపు వెళ్లాడు. రింకూ క్యాచ్ పట్టి సంబరాలు చేసుకుంటున్నా.. ఆ దిశగా అసలు హార్దిక్ చూడలేదు. ఫీల్డర్లు వచ్చి గ్రీటింగ్స్ చేసినా.. పాండ్యా మాత్రం చలనం లేనట్లుగా ముందుకు కదిలాడు. కేవలం బ్యాటర్ వైపు చూస్తూనే ఉండిపోయాడు.ఫీల్డర్ క్యాచ్ అందుకున్నాడో లేదో చూడకుండానే ఉండిపోయిన పాండ్యా రియాక్షన్ వైరల్ అవుతున్నది. కచ్చితంగా అది క్యాచ్ వెళ్తుందన్న ధీమాతో ఫర్మాన్‌ను చూస్తూ పాండ్యా ముందుకెళ్లాడు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆ వీడియోపై బోలడన్ని కామెంట్లు వస్తున్నాయి.

## మ్యాచ్ మధ్యలోనే స్టేడియం నుంచి వెళ్లిపోయిన నఖ్వీ ..

కొలంబో: టీ20 వరల్డ్‌కప్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై ఇండియా 61 రన్స్ తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మోషిన్ నఖ్వీ వచ్చారు. ప్రేమదాస స్టేడియంలోని వీవీఐపీ గ్యాలరీ నుంచి ఆయన మ్యాచ్‌ను వీక్షించారు. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకేతో కలిసి మ్యాచ్‌ను తిలకించారు. అయితే పాకిస్థాన్ ఛేజింగ్ చేస్తున్న సమయంలో .. స్టేడియం నుంచి నఖ్వీ మధ్యలో వెళ్లిపోయినట్లు వీడియో రిలీజైంది. ఇంకా మ్యాచ్ పూర్తి కాకముందే నఖ్వీ తన గ్యాలరీ నుంచి వెళ్లిపోయారు.ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. 12వ ఓవర్‌లో మొహమ్మద్ నవాజ్ క్యాచ్ అవుట్ కాగానే.. స్టేడియం నుంచి నఖ్వీ వెళ్లిపోయారు. అక్కడి మీడియా కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ఐసీసీ చైర్మన్ జే షాను కలిసేందుకు నఖ్వీ వచ్చినట్లు తెలుస్తున్నా.. ఆ ఇద్దరూ భేటీ అయినట్లు సమాచారం లేదు. శ్రీలంక క్రికెట్‌కు చెందిన అధికారులతో నఖ్వీ భేటీ అయ్యారు.అయితే ఆసియాకప్ సమయంలో దుబాయ్‌లోని స్టేడియం నుంచి వెళ్లిపోవడానికి నఖ్వీ నిరాకరించిన విషయం



తెలిసిందే. ఆసియాకప్ ఫైనల్లో ఇండియా గెలిచినా.. నఖ్వీ నుంచి ట్రోఫీని అందుకునేందుకు మనవాళ్లు ఆసక్తి చూపలేదు. కానీ నఖ్వీ మాత్రం ట్రోఫీ అందజేసేందుకు స్టేడియంలోనే ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ట్రోఫీతో వెళ్లిపోయిన నఖ్వీ.. ఇంత వరకు ఆసియాకప్ ట్రోఫీని ఇండియాకు అప్పగించలేదు.ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 రన్స్ చేసింది. ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అతను అత్యధికంగా 40 బంతుల్లో 77 రన్స్ స్కోరు చేశాడు. అయితే చేజింగ్‌లో పాకిస్థాన్ చితికిలపడింది. పవర్ ప్లేలోనే పాక్ బ్యాటర్లు తడబడ్డారు. బుమ్రా, హార్దిక్ పాండ్యా రెండేసి వికెట్లు తీసుకుని పాక్‌ను కట్టడి చేశారు. హిట్టర్లు ఫర్హాన్, అయూబ్, సల్మాన్ ఆఘాలను సులువుగా ఔట్ చేశారు. దీంతో కేవలం 114 పరుగులకే పాక్ ఆలౌటైంది.

## కుల్దీప్‌పై హార్థిక్, సూర్య అసహనం.. కారణం ఏంటంటే..

కొలంబో: ఐసిసి ప్రపంచకప్‌లో భాగంగా కొలంబో వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. అన్ని విభాగాల్లో అద్భుతంగా రాణించిన సూర్యకుమార్ సేన.. పాక్ జట్టును మట్టికరిపించింది. అయితే మ్యాచ్ అనంతరం ఓ ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు కరచాలనం చేసుకుంటున్న సమయంలో హార్థిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్.. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌పై అసహనం వ్యక్తం చేస్తూ కనిపించారు. హార్థిక్ పాండ్యా ఓవర్‌లో షాహిన్ అఫ్రీది భారీ షాట్ ఆడగా.. సునాయాసమైన క్యాచ్‌ని కుల్దీప్ చేజార్చాడు. అది కాస్త బౌండరీ అవతల పడటంతో అంపైర్ దాన్ని సిక్స్‌గా ప్రకటించారు. అంతకు ముందు ఓవర్ మధ్యలోనే షాహిన్ అఫ్రిదీ ఔట్ కావాల్సింది. అతడి గ్లోవ్స్‌కు తగిలిన బంతిని క్యాచ్ అందుకోవడంలో ఇషాన్ కిషన్ విఫలమయ్యాడు. దీంతో పాండ్యా అసహనం వ్యక్తం చేశాడు. ఆ తర్వాత కుల్దీప్ కూడా క్యాచ్ వదిలేశాడు. దీంతో కోపంతో హార్థిక్ "ముందు నువ్వు.. తర్వాత అతడు" అంటూ సైగలు చేస్తూ.. కోపం ప్రదర్శించాడు. అయితే చివరకు హార్థిక్ బౌలింగ్‌లోనే ఉస్మాన్ తారిఖ్ క్లీన్ బౌల్డ్ కావడంతో భారత్ మ్యాచ్ గెలిచింది. వరుసగా రెండు సార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న షాహిన్ అఫ్రిది మాత్రం (23) నాటౌట్‌గా నిలిచాడు.






# మరో 'కబీర్ సింగ్' అవుతాడనుకుంటే తేలిపోయాడు!



షాహిద్ కపూర్ - త్రిప్తి దిమ్రి జంటగా నటించిన 'ఓ రోమియో' సినిమా నిన్న (ఫిబ్రవరి 13న) థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమా పోస్టర్లు, టీజర్ చూసిన తర్వాత ఇది కూడా మరో కబీర్ సింగ్ అవుతుందా? అని కొందరు అంచనా వేసారు. కానీ దీనికి అంత సీన్ లేదని మొదటి సమీక్షల్లోనే తిలిపోయింది. ఈ చిత్రంపై సోషల్ మీడియాలు ఎక్స్ వేదికగా మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. నెటిజనుల సమీక్షల ప్రకారం.. ఈ సినిమాకు అతిపెద్ద బలం షాహిద్ కపూర్ నటన. అతడు హుస్సేన్ ఉస్తారా అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో అద్భుతంగా నటించారని, ముఖ్యంగా యాక్షన్ , ఎమోషనల్ సీన్స్‌లో అతడి నటన టావ్ నాచ్ అని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. తృప్తి దిమ్రి కూడా తన పాత్రకు న్యాయం చేసిందని, వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ బాగుందని అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ సినిమాకు కథ, కథనం ప్రధాన బలహీనత. బలహీనమైన కథ కారణంగా తేలిపోయింది. విశాల్ భరద్వాజ్ మార్క్ స్లో బర్న్ టేకింగ్ మొదటి భాగంలో ఆకట్టుకున్నా కానీ.. రెండో భాగం చాలా సాగతీతగా ఉందని, క్లైమాక్స్ అంతగా ఆకట్టుకోలేదని నెటిజన్లు విమర్శిస్తున్నారు. విశాల్ భరద్వాజ్ నుండి కమినే, హైదర్ లాంటి క్లాసిక్ ఆశించిన ప్రేక్షకులకు ఈ సినిమా కొంత నిరాశ కలిగించిందనే చెప్పాలి. ఇది ఒక రొటీన్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలా ఉందని కొందరు పెదవి విరుస్తున్నారు. బాక్సాఫీస్ వసూళ్లు: ఈ సినిమా మొదటి రోజు దాదాపు రూ. 8.25 - 8.33 కోట్ల వసూళ్లను సాధించింది. ఇది షాహిద్ కపూర్ గత చిత్రాలు దేవా, తేరి బాతోన్ మే ఐసా ఉల్జా జియా కంటే మెరుగైన ఓపెనింగ్ అయినా కానీ, 'కబీర్ సింగ్' స్థాయి వసూళ్లను మాత్రం అందుకోలేకపోయింది. మరోసారి కమర్షియల్ సినిమా మాస్టర్ మైండ్ సందీప్ వంగా ముందు ఇతరులు తేలిపోతారని కూడా ఇది ప్రూవ్ చేసింది. డెబ్యూ నటితో పోటీనా? మరోవైపు డెబ్యూ నటి షనాయా కపూర్ అరంగేట్రం చేసిన 'తు యా మే' కూడా అదే రోజు విడుదలైంది. ఈ రెండు సినిమాల మధ్య పోటీ ఉన్నా సీనియర్ నటుడిగా షాహిద్ హవా కొనసాగలేదు. అయితే తు యా మేలో షనాయా నటనకు మంచి మార్కులే పడుతున్నా కలెక్షన్స్ అంతంత మాత్రమేనని తెలుస్తోంది. ఓ రోమియో మాస్ ఆడియన్స్‌ను ఎక్కువగా ఆకర్షిస్తోంది. కానీ వసూళ్ల పరంగా బెటర్ మెంట్ కనిపించలేదు. షాహిద్ కపూర్ నటన కోసం, విశాల్ భరద్వాజ్ స్టైల్ యాక్షన్ కోసం ఈ సినిమాను ఒకసారి చూడవచ్చని కొందరు సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యానిస్తున్నారు. కానీ అద్భుతమైన కథను ఆశిస్తే మాత్రం కొంచెం నిరాశ చెందే అవకాశం ఉందని చెబుతున్నారు.



# ఫెయిల్యూర్ సినిమా డేట్ పై కన్నేసిన రజనీకాంత్.. తెలిసీ తప్పు చేస్తున్నారా?

సాధారణంగా చిన్న సినిమాలు తెరపైకి వస్తున్నాయి అంటే రిలీజ్ డేట్ విషయంలో అటు.. ఇటు.. ఎటువంటి సినిమాలు లేకపోవడం, హాలిడేస్ ఉండడం లాంటి విషయాలను పరిగణలోకి తీసుకొని మరీ సినిమాను రిలీజ్ చేస్తూ ఉంటారు అంతేకాదు విడుదలవుతున్న సినిమా డేట్ ముహూర్తం చూసుకొని మరీ రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. చిన్న సినిమాలే సినిమా విడుదల సమయంలో ఇన్ని జాగ్రత్తలు పాటిస్తుంటే.. ఇక పెద్ద హీరోలు..పైగా భారీ బడ్జెట్ చిత్రాలు ఏ రేంజ్ లో జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా గతంలో తమ సినిమాలు ఏవైనా బ్లాక్ బాస్టర్ హిట్ అందుకున్నాయి అంటే దాదాపు అదే రోజున మళ్లీ తమ ఇంకో సినిమాను రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తూ ఉంటారు అన్న విషయం తెలిసిందే. ఉదాహరణకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్.. ప్రస్తుతం పెద్ది సినిమాతో ఏప్రిల్ 30వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గతంలో ఆయన నటించిన మగధీర సినిమా 2009 జూలై 30వ తేదీన రిలీజ్ అయింది. ఇక రంగస్థలం సినిమా 2018 మార్చి 30వ తేదీన విడుదలయ్యింది. ఇప్పుడు మళ్లీ పెద్ది సినిమా కూడా ఏప్రిల్ 30వ తేదీన రిలీజ్ చేయాలని చూస్తున్నారు. ఎందుకంటే ఆ రెండు చిత్రాలు 30న విడుదలయ్యి బ్లాక్ బస్టర్ ని అందుకున్నాయి .ఇప్పుడు భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమా కూడా ఏప్రిల్ 30న విడుదల అయితే మళ్లీ అలాంటి రికార్డ్స్ క్రియేట్ చేయడం ఖాయం అనే ఆలోచనలో ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నారు. అయితే ఇక్కడ ఒక స్టార్ హీరో మాత్రం ఫెయిల్యూర్ ను అందించిన సినిమా విడుదల తేదీపై కన్నేయడంతో అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు విషయంలోకి వెళ్తే కోలీవుడ్ స్టార్ హీరోగా, సౌత్ సూపర్ స్టార్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్నారు రజినీకాంత్. ఈయన 70 సంవత్సరాల వయసులో కూడా వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. అయితే 'జైలర్' సినిమా కంటే ముందు ఈయన సినిమాలు వరుసగా డిజాస్టర్ అవడంతో రజినీకాంత్ పని అయిపోయింది.. ఇక రిటైర్ అయ్యే సమయం వచ్చేసింది అని కొంతమంది యాంటీ ఫ్యాన్స్ కామెంట్లు చేశారు. కానీ జైలర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అందరి నోళ్లు మూయించారు రజినీకాంత్. తర్వాత లోకేష్ కనగరాజు దర్శకత్వంలో కూలీ సినిమా చేశారు. ఇకపోతే జైలర్ సినిమా ఆగస్టు రెండవ వారం అనగా 2023 ఆగస్టు 10వ తేదీన విడుదలయి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. అదే తేదీలలో విడుదల చేస్తే కూలీ కూడా బ్లాక్ బాస్టర్ అందుకుంటుందని ఆగస్టు 14న ఏరికోరి మరీ సినిమాను రిలీజ్ చేశారు.కానీ సినిమా బొక్క బోర్ల పడింది. అయితే ఇప్పుడు మళ్లీ తనను తాను ప్రూవ్ చేసుకోవడానికి జైలర్ 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు రజినీకాంత్. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తి కావస్తోంది. అటు చెన్నై మీడియా వర్గాలు జూన్ విడుదల అని ఊదరగొడుతున్నా.. రజనీకాంత్ టీమ్ మాత్రం సెంటిమెంటుకే ఓటు వేయనుంది అని4 సమాచారం. దీంతో అభిమానులలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రజనీకాంత్ బృందం ఆలోచిస్తున్న డేట్ మేరకు ఆగస్టు 2వ వారంలో ఇండిపెండెన్స్ డే ని లక్ష్యంగా చేసుకొని ఆగస్టు 12 లేదా 14వ తేదీన రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు .ఆగస్టు 10వ తేదీన జైలర్ వచ్చి మంచి విజయం అందుకుంది. అందుకే ఆగస్టు 14న ఈ సినిమాను రిలీజ్ చేయాలని చూస్తున్నారు. కానీ అదే రోజున కూలీ వచ్చి డిజాస్టర్ గా నిలిచింది.

# 'కపుల్ ఫ్రెండ్లీ' వారణాసి మ్యాజిక్.. క్లిక్కయ్యేలా ఉందే..




కానీ ఈ మధ్య కాలంలో ఆడియన్స్ టేస్ట్ మారుతోంది. కేవలం లుక్స్‌తోనే కాకుండా నటనతో మెప్పించే అమ్మాయిల కోసం వెతుకుతున్నారు. సరిగ్గా ఇలాంటి టైమ్‌లో 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మానస వారణాసి' ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈరోజు ప్రేమికుల రోజు కానుకగా థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ, ఒక క్లాసిక్ లవ్ స్టోరీలా ఫీల్ ఇస్తోంది. యూవీ కాన్సెప్ట్స్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమాలో సంతోష్ శోభన్ నటన గురించి మనందరికీ తెలిసిందే. కానీ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు ప్రధానంగా మాట్లాడుకుంటున్న పేరు మానస వారణాసి. సాధారణంగా మిస్ ఇండియా టైటిల్ విన్నర్ అంటే చాలా గ్లామరస్‌గా, మోడ్రన్ గా ఉంటుందని అందరూ ఊహిస్తారు. కానీ మానస మాత్రం ఈ సినిమాలో కంప్లీట్ నేచురల్ లుక్‌లో కనిపించి అందరినీ సర్ప్రైజ్ చేసింది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న ఇలాంటి క్యారెక్టర్‌లో మానస వారణాసి ఒదిగిపోయిన తీరు ఫ్యామిలీ ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అవుతోంది. ఎక్కడా అతి లేని నటన, చాలా సెటిల్డ్‌గా హావభావాలు పలికించడం ఈమెకు పెద్ద ప్లస్ పాయింట్ అయ్యింది. కేవలం ఈవెంట్లలో హడావుడి చేసే హీరోయిన్ల కంటే, స్క్రీన్ మీద ప్రాణం పోసే నటీమణులు కావాలనుకునే వారికి మానస ఒక బెస్ట్ ఆప్షన్ లా కనిపిస్తోంది. టాలీవుడ్‌కు ఒక పక్కా లోకల్ బ్యూటీ దొరికిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. చెన్నై బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో ఒక జంట పెళ్లికి ముందు ఎదుర్కొనే మానసిక సంఘర్షణను మానస తన కళ్లతోనే పలికించింది. హారర్ థ్రిల్లర్లు, యాక్షన్ సినిమాల మధ్య ఒక ప్రశాంతమైన ప్రేమకథను చూడాలనుకునే వారికి ఈమె నటన ఒక రిలీఫ్ లా అనిపిస్తోందనే కామెంట్స్ వస్తున్నాయి.



# సెట్లో హీరోయిన్‌తో విలన్ వాగ్వాదం ఫలితం





యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న లేడీ స్పై మూవీ 'ఆల్ఫా' విడుదల అంతకంతకు ఆలస్యమవుతున్న సంగతి తెలిసిందే. ఆలియా వర్సెస్ బాబి డియోల్ గొడవల కారణంగానే ఇది డిలే అవుతోందని కథనాలొస్తున్నాయి. ఆలియా భట్ షూటింగ్ సమయంలో సీన్ల విషయంలో తన 'క్రియేటివ్ ఇన్‌పుట్స్' ఎక్కువగా ఇస్తున్నారని, అది బాబీ డియోల్ ఉన్న సీన్లలో కూడా జరుగుతోందని సమాచా సీనియర్ నటుడైన బాబీ డియోల్ మొదట్లో సర్దుకుపోయినా, ఒక దశలో ఆలియా జోక్యంపై అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీనివల్ల ఇద్దరి మధ్య కొంత ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో, నిర్మాత ఆదిత్య చోప్రా స్వయంగా జోక్యం చేసుకుని ఇద్దరికీ సర్దిచెప్పారని, షూటింగ్ సజావుగా సాగేలా చూశారని సమాచారం.'వార్ 2' ఆశించిన స్థాయిలో ఆడకపోవడం, మర్దాని 3 ఫలితాల నేపథ్యంలో.. ఆల్ఫాను థియేటర్లలో కాకుండా నేరుగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల చేస్తారనే ప్రచారం జరిగింది. అయితే తాజా సమాచారం ప్రకారం.. దీనిని ఏప్రిల్ 17న థియేటర్లలోనే విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు.ఈ స్పై యూనివర్స్ లో వస్తున్న మొదటి ఫిమేల్ లీడ్ మూవీ. ఇందులో ఆలియా సూపర్ హీరోగా కనిపిస్తుంది. శార్వరి వాఘ్ పాత్ర ఆకర్షిస్తుందని సమాచారం. అలాగే బాబీ డియోల్ పవర్ ఫుల్ విలన్ గా నటిస్తున్నారు. అతడి లుక్ , పాత్ర చాలా క్రూరంగా ఉంటాయని వార్తలు వస్తున్నాయి.తాజా వివాదంతో ఈ మూవీ గురించి దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. అయితే నటీనటుల మధ్య చిన్న చిన్న అభిప్రాయభేదాలు షూటింగ్ సమయంలో సహజమే అయినా, 'ఆల్ఫా' వంటి భారీ బడ్జెట్ సినిమాపై ఇలాంటి వార్తలు రావడం కొంత ఆందోళన కలిగించే విషయమే. అయితే చిత్ర బృందం నుంచి దీనిపై ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**